Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

## విలేకరులు కావలెను

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

సంపుటి : 01 సంచిక : 208 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 24-08-2025 పేజీలు :12 వెల :2/-

- రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు
- బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక
- పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం
- ఈ విధానంతోనే ఎన్నికల బరిలోకి దిగాలని అధికార పార్టీ యోచన

# తెలంగాణలో స్థానిక సమరం..

## - బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!



హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది. రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది.

2

## అమెరికా-పాకిస్థాన్ దోస్తీపై జైశంకర్ ఏమన్నారంటే...!

- అమెరికా, పాక్ మధ్య ఇటీవల పెరుగుతున్న స్నేహం
- ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉందన్న జైశంకర్
- గతాన్ని మర్చిపోయే చరిత్ర కూడా వారిదేనని చురకలు



న్యూఢిల్లీ : భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణం నెలకొన్న సమయంలో అమెరికా, పాకిస్థాన్ మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన 'వరల్డ్ లీడర్స్ ఫోరం' సదస్సులో మాట్లాడుతూ, అమెరికా-పాకిస్థాన్‌లకు ఒక చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనని అన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా సైన్యం పాకిస్థాన్‌లోని అబోటాబాద్‌లో హతమార్చిన ఘటనను గుర్తుచేశారు. "ఈ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు, ఎలాంటి ఇబ్బంది లేకుండా గతాన్ని మర్చిపోగలిగిన చరిత్ర కూడా వారిదే. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో ఎవర్ని గుర్తించిందో అందరికీ తెలుసు" అని జైశంకర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 11 దాడులకు సూత్రధారి అయిన బిన్ లాడెన్‌ను అమెరికా లక్ష్యంగా చేసుకున్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. అనేక దేశాల సైన్యాలు ఏ విధంగా పనిచేస్తాయనే దానిపై మాట్లాడుతూ, కొన్ని దేశాలు అవకాశవాద

మిగతా 2లో

## భారత్‌కు అమెరికా కొత్త రాయబారి..

### - గతంలో ఎలాన్ మస్క్ 'పాము' అని పిలిచింది ఇతడినే!

- భారత్‌కు అమెరికా కొత్త రాయబారిగా సెర్జియో గోర్ నామినేట్
- గోర్ సెక్యూరిటీ క్లియరెన్స్‌పై అనుమానాలతో రాజుకున్న వివాదం
- మస్క్, ట్రంప్ మధ్య దూరం పెంచడంలో గోర్ పాత్ర ఉందన్న ఆరోపణలు
- ట్రంప్ ప్రభుత్వంలో కీలక నియామకాల అధికారిగా పనిచేసిన గోర్
- మస్క్‌ను కీలక సమావేశాలకు దూరం పెట్టారంటూ మీడియా కథనాలు



2

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి: కిషన్ రెడ్డి డిమాండ్

- కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి
- హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ
- రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ



కాళేశ్వరం : కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో

మిగతా 2లో

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

- కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని బీజేపీ ఎంపీలుగా తాము కోరుకుంటున్నామని వెల్లడి
- యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నామన్న ఈటల రాజేందర్
- రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని సూచన



2లో



2లో

## పర్యావరణహితంగా వినాయక చవితి పండుగ చేసుకోవాలి: జీహెచ్ఎంసీ మేయర్

## అమిత్ షా వ్యాఖ్యలకు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి కౌంటర్

- సల్వా జుడుం తీర్పుపై అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- అది తన వ్యక్తిగత తీర్పు కాదని, సుప్రీంకోర్టు ఇచ్చినదని స్పష్టీకరణదేశంలో రాజ్యాంగం సవాళ్లను, ప్రజాస్వామ్యం ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని ఆందోళన
- విధానాల రూపకల్పనకు కులగణన తప్పనిసరి అని వ్యాఖ్య



2



2లో

## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం: నటుడు విజయ్

సత్యమేవ జయతే


# తెలంగాణలో స్థానిక సమరం...

ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.

**ఓట్ల చోరీ' లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ను ఆవిష్కరించారు. ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలో ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను విడుదల చేశారు. ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీని అడ్డుకుందామని, రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతునిద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలి: సిఎం రేవంత్**

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.

# హైదరాబాద్ వచ్చేయండి.. ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం

**- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో**

**- ఓపెన్ ఏఐకి హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమన్న కేటీఆర్**

**- భారత్ లో తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నపం**

ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్ ఏఐ' భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు.

ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు. భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలనుకుంటున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ హైదరాబాద్‌లో ఉందని ఆయన నొక్కి చెప్పారు. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి అగ్రశ్రేణి సంస్థలను ప్రస్తావిస్తూ, ఈ వాతావరణం ఓపెన్ ఏఐ కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.

ఈ ఏడాది చివర్లోగా భారత్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఓపెన్ ఏఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేటీఆర్ ఆహ్వానం నేపథ్యంలో, సంస్థ తన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

# భారత్‌కు అమెరికా కొత్త రాయబారి...

**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సన్నిహిత సహాయకుల్లో ఒకరైన సెర్జియో గోర్‌ను భారత్‌కు తదుపరి రాయబారిగా నామినేట్ చేశారు. అయితే ఈ నియామకం సాధారణ రాజకీయ ప్రక్రియ కంటే ఎక్కువగా వివాదాలతో ముడిపడి ఉంది. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్.. సెర్జియో గోర్‌ను ఏకంగా 'పాము' అని సంబోధించడం గమనార్హం. ఈ వ్యాఖ్య వెనుక ట్రంప్ పరిపాలనలోని అంతర్గత విభేదాలు, అధికార పోరు ఉన్నట్లు స్పష్టమవుతోంది.

**ఎవరీ సెర్జియో గోర్?**

మాల్టా నుంచి అమెరికాకు వలస వచ్చిన సెర్జియో గోర్, 1999లో అమెరికా పౌరసత్వం స్వీకరించారు. రిపబ్లికన్ పార్టీలో చేరి రాజకీయంగా వేగంగా ఎదిగారు. 2020లో ట్రంప్ ఎన్నికల ప్రచార బృందంలో చేరి నిధుల సేకరణలో ముఖ్య పాత్ర పోషించారు. అనంతరం వైట్‌హౌస్‌లో ఏకంగా 4,000 మంది ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను పర్యవేక్షించే 'ప్రెసిడెన్షియల్ పర్సనల్ ఆఫీస్' డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు చేపట్టారు.

**మస్క్‌తో వివాదం ఏమిటి?**

ఈ ఏడాది జూన్‌లో న్యూయార్క్ పోస్ట్ పత్రిక ప్రచురించిన ఒక కథనమే ఈ వివాదానికి మూలం. గోర్‌కు సంబంధించిన శాశ్వత భద్రతా క్లియరెన్స్ పత్రాలు ఇంకా పూర్తి కాలేదని ఆ కథనం పేర్కొంది. వైట్‌హౌస్ ఈ వార్తను ఖండించినప్పటికీ, ఎలాన్ మస్క్ ఆ కథనాన్ని షేర్ చేస్తూ గోర్‌ను 'పాము లాంటోడు' అని తీవ్రంగా విమర్శించారు. ఈ వివాదం కేవలం సెక్యూరిటీ క్లియరెన్స్‌కు మాత్రమే పరిమితం కాలేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో ట్రంప్ ప్రభుత్వంలో మస్క్ ప్రభావం పెరుగుతున్న సమయంలో, గోర్ తెరవెనుక చక్రం తిప్పినట్లు ఆరోపణలున్నాయి. మస్క్‌ను కీలక సమావేశాలకు రాకుండా అడ్డుకోవడం, ఆయన మిత్రుడైన జారెడ్ ఐసాక్‌మన్ గతంలో డెమోక్రాట్లకు విరాళాలు ఇచ్చారంటూ ట్రంప్‌కు తప్పుడు సమాచారం ఇవ్వడం వంటి చర్యలతో మస్క్, ట్రంప్ మధ్య అపనమ్మకాన్ని సృష్టించారని సమాచారం.

ఈ పరిణామాలే చివరకు మస్క్ తన పదవికి రాజీనామా చేయడానికి, ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి దారితీశాయి. ఇప్పుడు అదే సెర్జియో గోర్‌ను భారత్ వంటి వ్యూహాత్మక దేశానికి రాయబారిగా ట్రంప్ నామినేట్ చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# అమిత్ షా వ్యాఖ్యలకు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి కౌంటర్

**హైదరాబాద్ :** సల్వా జుడుం కేసులో తాను ఇచ్చిన తీర్పుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఇండియా కూటమి ఉ పరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆ తీర్పు తన వ్యక్తిగత అభిప్రాయం కాదని, అది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అని ఆయన స్పష్టం చేశారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో రాజ్యాంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, ప్రజాస్వామ్యంలో లోటు స్పష్టంగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

"సల్వా జుడుంపై సుప్రీంకోర్టు ఇచ్చిన 40 పేజీల తీర్పును అమిత్ షా గనుక చదివి ఉంటే, ఆయన ఆ రకమైన వ్యాఖ్యలు చేసేవారు కాదు" అని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. విపక్షాలన్నీ ఏకగ్రీవంగా తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నానని, ఇది దేశంలోని 64 శాతం ప్రజల ప్రాతినిధ్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఈ ఎన్నికలు కేవలం వ్యక్తుల మధ్య పోటీ కాదని, రెండు భిన్నమైన భావజాలాల మధ్య జరుగుతున్న పోరాటమని ఆయన అభివర్ణించారు. దేశంలో సామాజిక, ఆర్థిక విధానాల రూపకల్పన కోసం కులగణన చేపట్టడం అత్యవసరమని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు జాతీయ ప్రాముఖ్యత ఉన్న అంశాలపై అధికార, విపక్ష పార్టీల మధ్య సమన్వయం ఉండేదని, కానీ ప్రస్తుత రాజకీయాల్లో ఆ పరిస్థితి కనిపించడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు.

పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం అనేది ఒక నిరసన రూపమే అయినా, అది ప్రజాస్వామ్య ప్రక్రియలో నిత్యకృత్యంగా మారకూడదని ఆయన హితవు పలికారు. "భారత్ ఇప్పటికీ రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య దేశమే, కానీ దానిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చలే కానీ, వ్యక్తిగత ఘర్షణలు కావు" అని జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి గతంలో సల్వా జుడుంపై ఇచ్చిన తీర్పు నక్సలిజం మనుగడకు అనుకూలంగా మారిందని, లేకపోతే 2020 నాటికే దేశంలో నక్సలిజం అంతరించిపోయేదని అమిత్ షా నిన్న తీవ్ర వ్యాఖ్యలు చేయడం తెలిసిందే.

# బెండకాయలను తింటే లెక్కలు బాగా వస్తాయా..?

**- గణితంపై పట్టు సాధిస్తారా..? - పరిశోధకులు ఏమంటున్నారు..?**

**మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల కూరగాయల్లో బెండకాయలు కూడా ఒకటి. వీటిని చాలా మంది ఇష్టంగా తింటుంటారు. చాలా మందికి బెండకాయ వేపుడు అంటే ఇష్టంగా ఉంటుంది. కానీ వేపుళ్లను తినవద్దని వైద్యులు చెబుతుంటారు. వీటిల్లో నూనె అధికంగా వాడుతారు కనుక కూరగాయలను ఎల్లప్పుడూ ఉ డికించి మాత్రమే తినాలని సూచిస్తుంటారు. అయితే బెండకాయలను ఇలా తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. బెండకాయల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి పలు వ్యాధుల నుంచి మనల్ని బయట పడేస్తాయి. అయితే బెండకాయలను తింటే గణితం సులభంగా వస్తుందని చాలా మంది అంటుంటారు. అందుకనే తమ పిల్లలకు బెండకాయలను కూడా తినిపిస్తుంటారు. మరి ఇందులో వాస్తవం ఎంత ఉంది..? అసలు బెండకాయలను తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయి..? అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.**

**అనేక పోషకాలు..**

బెండకాయల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉ ంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. వీటిల్లో ఉండే విటమిన్ కె గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా చూస్తుంది. అలాగే ఎముకలను సైతం దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపు, చర్మానికి మేలు చేస్తుంది. వీటిల్లో మెగ్నిషియం, ఫోలేట్ కూడా అధికంగానే ఉంటాయి. ఇవి శరీర జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు, కణాల నిర్మాణానికి దోహదపడతాయి.

**షుగర్ ఉన్నవారికి..**

బెండకాయల్లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థకు మేలు జరుగుతుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయ గోడలపై ఉండే మ్యూకస్ పొరకు రక్షణ లభిస్తుంది. దీని వల్ల అసిడిటీ, అల్సర్లు వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. బెండకాయల్లో ఫైబర్, మ్యుసిలేజ్ అధికంగా ఉ ంటాయి. ఇవి రక్తంలో షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉ ంచుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్‌గా మారినప్పుడు రక్తంలో చాలా నెమ్మదిగా కలుస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ అమాంతం పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉ ంటుంది. బెండకాయలను తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. వీటిల్లో ఉండే పొటాషియం బీపీని నియంత్రణలో ఉ ంచుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. స్ట్రోక్స్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**లెక్కలు బాగా వస్తాయా..?**

బెండకాయల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా వీటిని తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. దీని వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు దాన్ని తగ్గించుకోవాలనుకుంటే తరచూ బెండకాయలను తింటే మంచిది.

బెండకాయల్లో అధికంగా ఉండే ఫోలేట్ గర్భిణీలకు మేలు చేస్తుంది.



దీని వల్ల గర్భంలో ఉన్న శిశువు ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. అయితే బెండకాయలను తింటే గణితం బాగా వస్తుందని చెప్పడంలో నిజం లేదని, దీన్ని శాస్త్రీయంగా ఇప్పటి వరకు ఎవరూ నిరూపించలేదని పరిశోధకులు చెబుతున్నారు. కానీ బెండకాయల్లో ఉండే పోషకాల వల్ల మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. బహుశా దీని వల్లే కొందరికి గణితంపై పట్టు లభించి ఉంటుందని, అందుకనే గణితం బాగా రావాలంటే బెండకాయలను తినాలని చెప్పడం ప్రారంభమై ఉంటుందని పరిశోధకులు అంటున్నారు. కానీ బెండకాయలను తింటే గణితం వచ్చినా రాకున్నా అనేక ఇతర ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయన్న మాట మాత్రం వాస్తవమని వారు చెబుతున్నారు.

# అమెరికా-పాకిస్థాన్ దోస్తీపై జైశంకర్ ఏమన్నారంటే...!

రాజకీయాలపై దృష్టి పెడతాయని, వ్యూహాత్మక లేదా ఇతర ప్రయోజనాల కోసం అలాంటి చర్యలకు పాల్పడతాయని జైశంకర్ అన్నారు. అమెరికాతో భారత్‌కు ఉన్న బలమైన సంబంధాలను, ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని భారత్ ముందుకు సాగుతుందని తెలిపారు. మరోవైపు, పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల పశ్చిమ దేశాల కోసం మూడు దశాబ్దాల పాటు ఉగ్రవాదులను పెంచి పోషించినట్లు అంగీకరించారు. ఈ చర్యల వల్ల తాము ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అది పొరపాటని తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పాక్ సైన్యాధికారి వాషింగ్టన్‌లో రెండుసార్లు పర్యటించడం, ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి చూపడం ఈ రెండు దేశాల మధ్య సాన్నిహిత్యాన్ని సూచిస్తోంది.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి: కిషన్ రెడ్డి డిమాండ్

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ డీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై ఆయన మంత్రిని కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని బీజేపీ ఎంపీలుగా తాము కూడా కోరుకుంటామని అన్నారు.బీజేపీ ఎంపీలం అయినప్పటికీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని, అనవసరంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయవద్దని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని ఈటల ఆరోపించారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి ఇచ్చామని తెలిపారు.

ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణం రూ. 5 లక్షలతో పూర్తయ్యే పరిస్థితి లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కనీసం రూ. 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని విమర్శించారు. జవహర్ నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని అన్నారు.

# పర్యావరణహితంగా వినాయక చవితి పండుగ చేసుకోవాలి: జీహెచ్ఎంసీ మేయర్

- గణేశ్ ఉత్సవాల కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు వెల్లడి
- జీహెచ్ఎంసీ పరిధిలో 2 లక్షల మట్టి విగ్రహాలను పంపిణీకి సిద్ధం ఉంచినట్లు వెల్లడి
- 25 వేల మంది కార్మికులు మూడు షిఫ్టుల్లో పని చేస్తున్నారన్న విజయలక్ష్మి

**హైదరాబాద్ :** పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ప్రజలకు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేశ్ చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆమె తెలిపారు.జీహెచ్ఎంసీ తరఫున 2 లక్షల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీకి సిద్ధం చేశామని ఆమె వెల్లడించారు. గణేశ్ పండుగ కోసం 25 వేల మంది కార్మికులు మూడు షిఫ్టుల్లో విధుల్లో ఉ ంటారని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్యం, వీధిలైట్లు, చెట్ల తొలగింపు, రోడ్ల మరమ్మతులు, నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలియజేశారు.

# 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం: నటుడు విజయ్

- మధురై సభను విజయవంతం చేసిన మద్దతుదారులకు విజయ్ కృతజ్ఞతలు
- విమర్శల్లోని మంచిని మాత్రమే స్వీకరించి ముందుకు సాగుతామని వెల్లడి
- విభజన శక్తులకు, కపట రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టీకరణ
- 1967, 1977 నాటి చారిత్రక తీర్పు 2026లో పునరావృతమవుతుందని ధీమా
- పని మాత్రమే రాజకీయాల మాతృభాష అని కీలక వ్యాఖ్య

**తమిళనాడు :** తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 1967, 1977లలో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చినట్టే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు కూడా ఘన విజయాన్ని అందిస్తారని ఆయన అన్నారు. మధురైలో జరిగిన పార్టీ రెండో రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం కావడంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మధురై సభను చరిత్రలో ఒక కీలక మలుపుగా అభివర్ణించిన విజయ్, సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తన హృదయం గర్వంతో, ఆనందంతో నిండిపోయిందని తెలిపారు. "సముద్రమంతా మధురైలో కలిసినట్టుగా ప్రజలు తరలివచ్చారు. ఇంతటి ప్రేమను పొందడానికి నేనేం తపస్సు చేశానో అర్థం కావడం లేదు. మీరంతా నా కుటుంబంగా దొరికినందుకు ఆ భగవంతుడికి, ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.

తమ రాజకీయాలు ఎల్లప్పుడూ విభజన శక్తులకు, ప్రభుత్వంలోని కపట నాటకాలకు వ్యతిరేకంగానే ఉంటాయని విజయ్ స్పష్టం చేశారు. "మా స్పష్టమైన, రాజీలేని వైఖరిని ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఇకపై ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు సాగుతాం. ఎందుకంటే, పనే రాజకీయాల మాతృభాష" అని ఆయన అన్నారు. తమపై వచ్చే విమర్శల నుంచి కేవలం మంచిని మాత్రమే స్వీకరించి, ప్రతికూలతలను చిరునవ్వుతో తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

సమావేశం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన పార్టీ ఆఫీస్ బేరర్లు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలకు విజయ్ ధన్యవాదాలు తెలిపారు. తమ రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలు, నిజాయతీ పునాదులపై ప్రజా కేంద్రకంగానే సాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు. స్వచ్ఛమైన, ప్రజల కోసం పనిచేసే రాజకీయ అధికారాన్ని సాధించి తీరుతామని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

సత్యమేవ జయతే

ఆదివారం 24 ఆగస్టు 2025

## లివికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ అర్ధ సుధాకర్ రెడ్డి





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 5 కొత్రేపల్లి లో ఇందిరమ్మ గృహనిర్మాణాలకు సంబందించిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ను తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు అందచేసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి గారు ఈ సందర్బంగా ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇండ్ల నిర్మాణానికి సహాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, పట్టణ %ంఎ% సెల్ అధ్యక్షులు యాదగిరి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు 1.మహేందర్ రెడ్డి 2.జహంగీర్3.జ్యోతి4.అరుణ మరియు మాజీ కౌన్సిలర్ కాషయ్య.చాకలి సత్యయ్య. శ్రీనివాస్ , శేఖర్,గణేష్, తదితరులు పాల్గొన్నారు

## 200 రోజులకు చేరుకున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటం...

## డంపింగ్ యార్డ్ ను ఎత్తివేస్తున్నట్లు పత్రిక ప్రకటన చేయాలని రైతుల డిమాండ్




సత్యమేవ జయతే – గుమ్మడిదల పచ్చని పల్లె వాతావరణం కలుషితం చేయడానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారని నల్లవల్లి ప్యారానగర్ గ్రామాల ప్రజలు శనివారం నాటికి 200 రోజులుగా కావస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో నాటికి 200 రోజులుగా సామరస్యంగా నిరవధిక సమ్మెను నిర్వహించినప్పటికీ ఇక తమ ఓపిక నశించిందని వెంటనే డంపింగ్ యార్డ్ ఎత్తివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయకపోతే ఇకనుండి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు సామరస్యంగా ఉన్నటువంటి వ్యవసాయ రైతుల పంట పొలాల పక్కన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో తమ ప్రాంతం దుర్వాసనలతో పంటలు పండక అనారోగ్యాల పాలవుతామని పలుమార్లు జిల్లా రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలియజేసినప్పటికీ సమస్యపై స్పందించకపోవడం పట్ల గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు డంపింగ్ యార్డ్ ఎత్తివేస్తున్నట్లు పత్రిక ప్రకటన చేయాలని లేని పక్షాన నేటి నుండి జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్నటువంటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని వెంటనే డంపింగ్ యార్డ్ తొలగిస్తున్నట్లు పత్రిక ప్రకటన చేయాలని కోరారు.

## రైతులకు సరిపడా యూరియా అందజేయని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం.పడిగళ్ళ అశోక్.బి ఆర్ ఎస్ వికారాబాద్ మండలం వర్కింగ్. ప్రెసిడెంట్......



. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా....
మార్పు అనే నినాదంతో 6 గ్యారంటీలు పేరుతో దొంగ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో సరిపడా యూరియా ఎరువులు దొరకక రైతుల పాలిట శాపంగా మారింది. గత కెసిఆర్ పాలనలో రైతు రాజు పేరుగాంచిన తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం రోడ్ల మీదకు వచ్చి చెప్పులు లైన్ లో పెట్టి అవస్థలు పడుతున్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇద్దరు కలిసి తెలంగాణ రైతులను నట్టేట ముంచుతున్నారు
రాష్ట్రంలో ఒకపక్క యూరియా కోసం రైతులు మరోపక్క ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ కోసం విద్యార్థులు వేతనాల కోసం ఔట్సోర్సింగ్ కార్మికులు రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం బీహార్ ఎన్నికలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని డ్రామాలు ఆడుతున్నారు వారు డిమాండ్ చేశారు.

# మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..
శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీసేవ కేంద్రాల నిర్వహణ, వివిధ సేవలకు నిర్ధారించిన రుసుము తదితర అంశాలపై మీసేవ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... మీసేవ కేంద్రాల్లో రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లుప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, నిర్వాహకులు ఇలాంటి వాటికి పాల్పడితే మీసేవ కేంద్రం గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందన్నారు. మీసేవ కేంద్రాలు వ్యాపార పరంగా కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన తెలిపారు. మీ సేవ కేంద్రాలను ప్రభుత్వ సెలవుల్లో కాకుండా పని దినాల్లో తప్పనిసరిగా సమయానుసారంగా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని మీసేవ నిర్వాహకులకు ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాల తో పాటు కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్, రేషన్ కార్డు, ఆన్లైన్ చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం సూచించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని ఆయన తెలిపారు. నిర్ధారించిన రుసుము కంటే అధిక రుసుము చెల్లించకూడదు అనే బోర్డులు కూడా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో తప్పుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందించాలని ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాలు అనుమతి పొందిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని, వేరే ప్రాంతానికి మార్చే క్రమంలో ముందుగానే జిల్లా యంత్రాంగం నుండి అనుమతి పొందాలని ఆయన సూచించారు. మీసేవ ఆపరేటర్ లాగిన్ ను అనుమతి పొందిన వ్యక్తి మాత్రమే బాధ్యులని, ఇట్టి విషయంలో ఏదేని లోపం జరిగితే అపరాధ రుసుముతో పాటు మీసేవ కేంద్రాన్ని నిలిపివేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు..

మీసేవ, ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా రుసుము పట్టికల ఫ్లెక్సీలను ప్రదర్శింపచేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు. ఆధార్ కార్డు లో ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే ప్రజలకు అర్థమయ్యే విధంగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అనే భరోసా కల్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా క్రింది స్థాయిలో మార్పులు చేర్పులకు సాధ్యం కాకుంటే ప్రధాన కార్యాలయం చిరునామాను సూచించాలని ఆయన తెలిపారు.
మీసేవ నిర్వాహకులు రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా రుసుము అడిగినట్లయితే ఏదేని పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రజలకు సూచించారు.
ఈ సమీక్ష సమావేశంలో ఈ-జిల్లా మేనేజర్ మహమూద్ పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ ధర్నా.






సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..... వికారాబాద్ మండలంలోని పలు సమస్యలపై మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది
ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ జిల్లా అధ్యక్షులు టి సదానంద రెడ్డి గారు మాట్లాడుతూ వికారాబాద్ మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లే రహదారులన్నీ ఉదాహరణకు కొత్తగాడి నుండి మైలర్ దేవరంపల్లి వరకు వికారాబాద్ నుండి సిద్దలూరు వికారాబాద్ నుండి ద్యాచారం వికారాబాద్ నుండి గొట్టిముక్కుల పూలుమద్దిగ్రామం వరకు జై దుపల్లి రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం అయినాయి కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు గత వారం రోజుల నుండి పడుతున్న భారీ వర్షాల వలన అన్ని రకాల పంటలు దెబ్బతిని రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయి ఉన్నారు వీరికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వంఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకాన్ని వెంటనే తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు విపరీత కాల పరిస్థితుల్లో నష్టపోయిన రైతులకు పంటల బీమా ఒక వరం లాంటిదని ఆయన తెలియజేశారు కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు స్థానిక డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ కు వినతి పత్రం ఇచ్చి డిమాండ్లను తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్ పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి సెన్సార్ బోర్డ్ నెంబర్ బసవలింగం సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి గారు స్థానిక మాజీ కౌన్సిలర్ శ్రీదేవి గారు జిల్లా ఉపాధ్యక్షులు గడిగే శివరాజ్ గారు మరో సీనియర్ నాయకులు గొడుగు సుధాకర్ గారు మరియు మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ మరియు శ్రీశైలం మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్ నరేష్ సురేందర్ రెడ్డి మరియు కార్యదర్శులు మల్లేష్ మరియు సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు మహిళలు లక్ష్మీ స్వాతి మరియు బూతు అధ్యక్షులు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణపై పోలీస్ శాఖ అప్రమత్తం.

**జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.నారాయణ రెడ్డి.**

**జిల్లాలో గ్యాంగ్ నేరాలపై పోలీసులు దృష్టి పెంచాలి.**

**పెండింగ్ లో ఉన్న కేసులో వేగవంతం.**

**గంజాయి, డ్రగ్స్ రహితంగా జిల్లాగా మార్చడానికి ప్రత్యేక నిఘా.**

**నంబర్ ప్లేట్ లేని వాహనాల తనిఖీ. చేయాలి.**

**గణేష్ ఉత్సవ మండపాలకు అనుమతి తప్పనిసరి.**

**గణేష్ నిమజ్జనం ఊరేగింపు మార్గాలలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల డేగ కను .**

**గణేష్ ఉత్సవాలలో డీజేలు నిషేధం.**

**పోలీస్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు.**

**వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి.**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..
వికారాబాద్ జిల్లా : వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణపై వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి శనివారం నాడు జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రజలలో ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, పోక్సో, మరియు రేప్ కేసుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, పాఠశాలలకు వెళ్లి బాలికలకు 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' గురించి వివరించాలని సూచించారు. ఇది పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.అధికారులు తమ సిబ్బందితో నిరంతరం సమావేశాలు నిర్వహించుకొని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. కేసుల ఇన్వెస్టిగేషన్ నాణ్యతను పెంచి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా 'కన్విక్షన్ రేట్' (నేరస్తులకు శిక్ష పడే శాతం) పెంచాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం అందేలా చూడాలని స్పష్టం చేశారు.
ఏహెచ్‌టియు , షీ టీమ్స్, మరియు భరోసా సెంటర్ల సిబ్బంది ప్రజలు, పాఠశాలల విద్యార్థులలో అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. బాల్య వివాహాలు మరియు పోక్సో కేసుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని చెప్పారు. డీఎస్పీ స్థాయి అధికారులు తమ పరిధిలో ప్రతి నెల 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్' నిర్వహించి, ప్రజలకు మరింత దగ్గర కావాలని సూచించారు.జిల్లాలో గ్యాంగ్ నేరాల పైన దృష్టి పెంచాలని ఎస్పీ అన్నారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహితంగా మార్చడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అక్రమంగా మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, నంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేసి, వాటిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ శ్రీ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉత్సవ మండపాలు, నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెంచాలని కోరారు. ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించి, నిబంధనలను పాటించాలని సూచించారు. ఉత్సవాల్లో డీజేలను నిషేధించామని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, డీఎస్పీలు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

## దోమ మాజీ జడ్పీటీసీ ని విడుదల చేయాలి.

## వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు మెతుకు ఆనంద్.....



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. అక్రమంగా అరెస్టు చేయబడి చనుగోముల్ పోలీస్ స్టేషన్ లో ఉన్న పరిగినియోజకవర్గం, దోమ మండలం మాజీ జడ్పీటీసీ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొప్పుల నాగిరెడ్డి గారిని ఈరోజు వెళ్లి పరామర్శించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పర మర్శించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మరియు పరిగి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అధ్యక్షులు పాల్గొన్నారు...

## ఢిల్లీ బయలు దేరిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ..శనివారంఢిల్లీలో జరిగే రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

## లిసింగారపు రాజయ్య కాలనీ వార్డ్ నెంబర్ 33శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం ఏడవ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 33 సింగరాయపు రాచయ్య కాలనీలో గల శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం 7వ వార్షికోత్సవం సందర్భంగా కాలనీవాసుల పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్థ. సుధాకర్ రెడ్డి గారు ఈ సందర్భంగా వారిని కాలనీ పెద్దలు, మహిళలు ఘనంగా సన్మానించడం జరిగింది

## సింగారం రాజయ్య కాలనీ వార్డ్ నెంబర్ 33 శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం ఏడవ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్
వికారాబాద్ మున్సిపల్ లోని వార్డ్ నెంబర్ 33 సింగారపు రాశాయ కాలనీలో గల శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం ఏడవ వార్షికోత్సవ సందర్భంగా కాలనీ వాసుల పిలుపుమేరకు దేవాలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ పెద్దలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# పాత పెన్షన్ పునరుద్ధరించండి



### పాత పెన్షన్ కోరుతూ నల్ల బ్యాడ్జీలతో జిల్లాలో ఉపాధ్యాయుల నిరసనలు

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ శనివారంనాడు జిల్లాలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు.నేడు రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో, మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ అహ్మద్ బొమ్రాస్పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తోటి ఉపాధ్యాయులతో నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజాస్ అహ్మద్ మాట్లాడుతూ, పాత పెన్షన్ విధాన్నాని రద్దు చేస్తూ నూతన పెన్షన్ చట్టాన్ని ఆగస్టు 23న, జీవో నెంబర్ 28 తీసుకు రావడం జరిగింది. ఇది ఉద్యోగుల పాలిట చీకటి రోజు. సెప్టెంబర్ 1, 2004 నుంచి కేంద్రం ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఒ పి ఎస్ వీల్ విధానం రద్దు చేసి,సి పి ఎస్ విధానం అమలు చేసి ఎందరో ఉద్యోగ , ఉపాధ్యాయులను అంధకారం లోకి నెట్టి వేసింది. దీనివల్ల ఉద్యోగులు రిటైర్మెంట్ పెన్షన్ కోల్పోవడం జరుగుతుంది. జీవితాంతం ప్రభుత్వ సేవ చేస్తూ రిటైర్మెంట్ పొందిన తరువాత ఉద్యోగుల జీవితాలు వీధిన పడుతున్నాయి. 2004 తరువాత ఉద్యోగంలో చేరిన వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది. అంతే కాకుండా రావలసిన గ్రాట్యుటీ ,కమ్యుటేషన్ ఇతర సౌకర్యాలని కూడా నష్టపోవలసి వస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు సాకులు చెబుతున్నారు తప్ప ఈ సమస్యకు పరిష్కారం చూపించడం లేదు. అధికారంలో లేనప్పుడు పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరిస్తామని చెప్పి, అధికారంలో వచ్చిన మరుక్షణంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి. ఒక్కసారి ఎమ్మెల్యేగానో,ఎంపీగానో గెలిస్తే పెన్షన్ అందుకుంటున్నారు కానీ జీవితాంతం ప్రజలకు సేవ చేసే ఉ ద్యోగులకు పెన్షన్ లేకుండా పోవడం చాలా దారుణం. ఉద్యోగ ఉ పాధ్యాయ సంఘాలు ఈ సమస్య సాధనకై మరింత సంఘటిత పోరాటం చేయాల్సిన ఆవశ్యకత మరింతగా పెరిగింది. రాష్ట్రంలోని ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పెనుభూతంగా మారిన సిపిఎస్ ను రద్దుచేసి దాని స్థానంలో (ఓపిఎస్) పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ వికారాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గుంజా వెంకటయ్య, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు బాకారం మల్లయ్య, పీఆర్టీయూ మండలాధ్యక్షులు అనిల్ కుమార్, తపస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, కాశయ్య, నామ్యా, సాహెబా, హరికాంత్, లక్ష్మి కాంత్, వందన, మాధవ రెడ్డి, కృష్ణ, నర్సింహులు, లక్ష్మణ్, మధుకర్, స్రవంతి, బాల్రాజ్, రాజీవ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు..

# గణపతి భక్తి చాటీతే...వృక్షం సమాజానికి నడనిస్తుఃంది.

### విత్తన గణపతినీ పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదాం.

### విత్తన గణపతి విగ్రహాల పంపిణి.

### బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..గణపతి భక్తి చాటీతే...వృక్షం సమాజానికి నడిపిస్తుందని
బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ అన్నారు.
పట్టణంలో ని
ఎన్.ఎస్.పి కార్యాలయం లో విత్తన గణపతి విగ్రహాలను మాజీ జడ్పీ వైస్ చైర్ పర్సన్ విజయ్ కుమార్
మరియు వి డి డి ఫ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తో
కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా
బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన గణపతి పంపిణి చేయడం జరిగిందన్నారు.విత్తన గణపతినీ పూజిద్దాంపర్యావరణాన్ని కాపాడుదా
మన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని ప్రతిష్టాపించి పూజించాలన్నారు. నీటి కాలుష్యం కలగకుండా విత్తన గణపతిని ప్రతిష్టాపించి నిమజ్జనం రోజు వినాయకుని ఇంటి దగ్గరే నిమజ్జనం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్లోర్స్ కిరణ్ పటేల్ , సురేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వృద్ధుల దినోత్సవం

### వృద్ధుల పట్ల వారి కన్న పిల్లలు అలసత్వం వహిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారులి న్యాయమూర్తి ఎం. హేమలత జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్

సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లితెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీఆధ్వర్యంలోప్రపంచ వృద్ధ దినోత్సవం పురస్కరించుకొని కౌడిపల్లి మండల్ తునికి డి రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హెూం లో ప్రపంచ వృద్ధ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు విచ్చేసి ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, వృద్ధుల బాగోగులను అడిగి తెలుసుకోవడం జరిగింది, అనంతరం సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం కన్న తల్లిదండ్రుల వృద్ధుల బాగోగులను, వారి ఆలనా పాలన పూర్తి బాధ్యత కన్న పిల్లలపైనే ఉంది అన్నారు, చిన్నతనం నుండి పిల్లలని కన్న తల్లిదండ్రులు అల్లరి ముద్దుగా ఎటువంటి కష్టాలు లేకుండా పెంచి పెద్ద చేయడం జరుగుతుందని, నేటి సమాజంలో తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారు, తరచూ పత్రికలలో సామాజిక మాధ్యమాలలో కోర్టుల దృష్టికి వస్తున్నటువంటి ఉదాంతాలు నిర్మూలించి చట్టాలను ప్రతి పౌరుడికి తెలియజేసి వారికి ఉన్న హక్కును చట్టబద్ధంగా సద్వినియోగం చేసుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి తగు చట్టాలను పరిచయం చేస్తూ సీనియర్ సిటిజల్లును నిర్లక్ష్యం చేసే వ్యక్తులకు చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని, వారు సంపాదించినటువంటి స్థిర చరస్తులను తిరిగి వారి కన్న తల్లిదండ్రుల పేరుపై బదిలైహించబడుతుందని తెలియజేయడం జరిగింది,అనంతరం ట్రస్టులో ఉన్నటువంటి వృద్ధుల బాగోగులు చూసుకోవడానికి చెల్లించే డబ్బుల వివరాలు, భోజన వివరాలు అడిగి తెలుసుకుని, వారు నివసించే గదులను పరిసరాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ లో మా బాగోగులు మంచిగా చూసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల తహశీల్దార్ జి.కృష్ణ, కౌడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ రెడ్డి, రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ డా.ఎం.దేవేందర్ రెడ్డి,ఓల్డ్ ఏజ్ హెూమ్ వాలంటర్ కే.జగదీష్, లీగల్ సర్వీస్ సిబ్బంది, వృద్ధులు, పాల్గొనడం జరిగింది.







## మైనింగ్ లారీ ఢీ కొట్టి వ్యక్తి మృతి



సత్యమేవ జయతే - కొండాపూర్ కొండాపూర్ : నేడు గుంతపల్లి గ్రామ శివారులో మైనింగ్ లారీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన గాజుల గూడెం గ్రామానికి చెందిన కొత్తగొల్ల రాములు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు మైనింగ్ లారీ డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తు మనుషుల ప్రాణాలను హరిస్తున్నారు రోడ్లు మొత్తం గుంతల మయంగా మారి ప్రయాణికుల ఇబ్బంది పడతా ఉన్నా తాధికారులు పట్టించుకోని వైనం అదే కాకుండా ప్రాణాలు కోల్పోయిన తర్వాత వారి ప్రాణాలకు వెల కడుతున్నారు ఉన్నతాధికారుల వెంటనే స్పందించి మైనింగ్ వారిపై చర్యలు తీసుకోవాలి లేదంటే మనుషుల ప్రాణాలకి హాని జరుగుతుంది కాబట్టి ఉద్యమాలను చేపడతామని ఉన్నతాధికారులను హెచ్చరిస్తున్నాం అని గ్రామస్తులు తెలిపారు.

## : దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్ కుమార్ దీపక్

సత్యమేవ జయతే - బెల్లంపల్లి బెల్లంపల్లి : దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత వైద్యులను ఆదేశించారు. శనివారం బెల్లంపల్లి వంద పడకల దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పురుష మహిళ వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

జ్వరపీడుతులకు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. అన్ని రకాల రోగాలకు మందులను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని వెల్లడించారు. వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దయాలసిస్ సెంటర్‌ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను తహసీల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్‌తో కలిసి పరిశీలించారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమృత్ 2.0 పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు కుంటున్నామని తెలిపారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## : ప్రజారోగ్యంపై పట్టింపేది.. రామగుండం బల్దియా కార్యాలయం ముట్టడిలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథ కార్యదర్శి రమేష్

## - రామగుండంలో మున్సిపల్ అధికారులు ఉన్నట్టా లేనట్టా..?

సత్యమేవ జయతే - రామగుండం రామగుండం : ప్రజారోగ్యంపై రామగుండం నగర పాలక సంస్థ అధికారులకు ఏమాత్రం పట్టింపు లేదని, ప్రతీ డివిజన్ లో పారిశుధ్యం అస్తవ్యస్థంగా తయారైందని, విష జ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారుల్లో చలనం లేదని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మండిపడ్డారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేపట్టారు.

బల్దియా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లో మురికి కాలువలు, రోడ్లు అధ్వానంగా ఉన్నాయనీ, వంద రోజుల ప్రణాళిక కేవలం మొక్కుబడిగా ఫొటోలు దిగడం వరకే సరిపోతుందని వాపోయారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్పితే ఏలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. కంటి తుడుపుగా డివిజన్లు సందర్శించి అప్పటికప్పుడు కాలువల్లో పూడికతీసి ఫొటోలు దిగి వెళ్తున్నారనీ, తర్వాత ఆ డివిజన్ వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు.

కొద్ది రోజులుగా ప్రతీ డివిజన్లో దోమల బెడద అధికమై విష జ్వర పీడితుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రజారోగ్యంపై అలసత్వం వీడి పారిశుధ్యంను మెరుగుపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈసంపల్లి రాజేందర్, పుల్లూరి నాగభూషణం, గూడూరి వైకుంఠం, కల్వల రాయమల్లు. రాజేశ్వర్, చిలుక రాజు, శ్రీనివాస్, ఊడిగమ్మ, స్వరూప, స్పందన, రమ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్‌లో యూరియా కోసం బారులు తీరిన రైతులు.. పోలీసు పహారాలో బస్తాల పంపిణీ



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : సైదాపూర్‌లో మండలకేంద్రం లోని వెంకపల్లి సైదాపూర్ సింగిల్ విండో వద్ద 440 యూరియా బస్తాలు వచ్చాయి. సమాచారం తెలుసుకున్న సమీప గ్రామాల నుండి సుమారు 700 మంది రైతులు వచ్చారు. రైతులు యూరియా కోసం క్యూ కట్టి బారులు తీరారు. మండల వ్యవసాయ అధికారి వైదేహి తో పాటు పోలీసులు, సహకార సిబ్బంది రైతులకు టోకెన్ లు అందించారు.

ఒక రైతుకు ఒక టోకెన్ ఇచ్చారు. కొంత మందికే యూరియా దొరకగా రైతులు ఉత్త చేతులతో వెనుదిరిగారు. యూరియా కోసం లైన్ లో నిల్చున్న యూరియా దొరకలేదని రైతులు నిరాశ చెందారు. యూరియా అందరికి అందక ఇబ్బందులు పడుతున్నామని రైతులందరికి సరిపడా ఎరువులు అందిచలని రైతులు కోరుతున్నారు. రైతుకు ఒక యూరియా ఇచ్చిన ప్రయోజనం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

# కొండా సురేఖ చొరవతో అర్చకులు, ఈవోలకు పదోన్నతులు..

**ఏళ్లుగా పెండింగ్లో ఉన్నసమస్యకు మంత్రి కృషితో పరిష్కారం..**

**అర్చకులు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్..**

**మంత్రి సురేఖకి ప్రత్యేక కృతజ్ఞతలుః జ్యోతిచంద్ర శర్మ, ప్రధాన అర్చకులు..**





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి :దేవాదాయ శాఖలో ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆలయాల అర్చకులు, ఈవోలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో దేవాదాయ శాఖ పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ పదోన్నతి పొందిన అర్చకులు, ఈవోలకు ఆర్డర్ కాపీలను అందజేశారు. వివిధ దేవాలయాలలో పనిచేస్తున్న అర్చక, సిబ్బందికి జీవో ఎంఎస్.నం.261 ప్రకారం14 - వేదపరాయణం చేసేవారికి గ్రేడ్-%×××% నుంచి %××%, గ్రేడ్-%××% నుంచి %×%, 2-పోస్టులు మొత్తం 16 మంది అభ్యర్థులను ఎంపికచేశారు. వీరికి మంత్రి ఉత్తర్వులు అందజేశారు. ఈఓ గ్రేడ్-%×××% నుంచి ఈఓగ్రేడ్-%××% ఇద్దరు, మోఫిసిల్ సీనియర్ అసిస్టెంట్ నుంచి ఈఓ గ్రేడ్-%××% ఒకటి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ నుంచి కన్వర్షన్ ఆఫ్ సర్వీసెస్ కింద ముగ్గురు అభ్యర్థులకు ఈఓ గ్రేడ్-%×××% గా మంత్రి సురేఖ ఉత్తర్వులను అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ క్యాటగిరిలో పదోన్నతులు పొందాల్సిన ఫీడర్ క్యాటగిరీస్ అయిన ఈఓ గ్రేడ్-%×%, మోఫిసిల్ సూపరిండెంట్స్, ప్రముఖ దేవాలయాల్లోని ఏఈఓల సీనియారిటీలు వివిధ కారణాలతో ఆగిపోగా.. ప్రభుత్వం సమీక్షించేందకు ఉత్తర్వులు జారీ చేసింది. డిపార్ట్‌మెంటల్ పదోన్నతులను త్వరితగతిన పరిష్కరించడానికి డిపార్టుమెంటు సిబ్బందితో పాటు జీఏడీలో పనిచేసిన అనుభవం ఉన్న విశ్రాంత ఉద్యోగులతో కమిటీ వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు డైరెక్టర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఏడీసీ శ్రీనివాసరావు, జాయింట్ కమిషనర్ రామకృష్ణరావు, డిప్యూటీ కమిషనర్ వినోద్ కుమార్, కృష్ణప్రసాద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్చకులకు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్..

దేవాదాయ శాఖలోని ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పదవీ వీరమణ చేసిన అర్చక, ఇతర ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.4.00 లక్షల నుంచి రూ.8.00 లక్షలకు పెంచడానికి, హౌసింగ్ లోన్లో రూ.10 లక్షల వరకు బ్యాంకు వడ్డీ, ఇతర సౌకర్యాలు అర్చక సంక్షేమ నిధి ద్వారా లబ్ధి చేకూర్చేందుకు మంత్రి సురేఖ ప్రత్యేకంగా కృషి చేశారు. దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఇతర సిబ్బంది నలుగురికి మెడికల్ రీయంబర్స్మెంటు ప్రొసిడింగ్స్ అందజేశారు.

10 ఆలయాల అభివృద్ధికి చర్యలు..

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం బంగారు గోపురం మొదలు కొని దేవాదాయశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి సురేఖ ఎండోమెంట్ డైరెక్టర్ వెంకటరావు ను అడిగి తెలుసుకున్నారు. రాష్టంలోని 10 పెద్ద దేవాలయాల అధివృద్ధి కోసం భక్తులకు మెరుగైన వసతుల కల్పించేందుకు మాస్టర్ ప్లాన్కు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

మంత్రి సురేఖకి ప్రత్యేక కృతజ్ఞతలుః జ్యోతిచంద్ర శర్మ, అర్చకులు..

చాలా సంవత్సరాలు పెండింగులో ఉన్న మా అర్చకులు, ఈవోల సమస్యను పరిష్కరించిందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. మేము ఈ పదోన్నతుల కోసం ఏండ్లుగా తిరిగినా కాలేదు. కానీ, మంత్రి స్వయంగా ఈ విషయాన్ని ప్రత్యేక చొరవతో ముందుకు తీసుకెళ్ళారు. అందుకు మాకు సంతోషంగా ఉన్నది. ఇందుకు గానూ మంత్రి సురేఖకి ఆ భగవంతుడి ఆశీస్సులు ఉంటాయని అర్చకులు తెలియజేశారు..

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది..



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : కేంద్ర ప్రభుత్వం పంపించిన యూరియాను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ లో అమ్ముకొని రాష్ట్రంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కర్ణవత్తుల వేణుగోపాల్ విమర్శించారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కర్ణవత్తుల వేణుగోపాల్ అధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బీజేపీ నాయకులు గ్రామ సమస్యలు, రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంపించిన యూరియాను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ లో అమ్ముకొని రాష్ట్రంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మండిపడ్డారు. రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్లో అంగడి బజార్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని, ఇందిరాచౌక్లోని బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు వేసిన సీసీ రోడ్లలలో నాణ్యత లోపించిందన్నారు. సూరమ్మ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడాల గణేష్, అశోక్రెడ్డి, బోయ నర్సరెడ్డి, గండి శ్రీనివాస్, శ్రీహరి, నర్సింగరావు, గంగాధర్, శ్రీదర్, వెంకటేష్, నరేష్, సంజయ్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## : 71వ సీనియర్ మెన్ %డ% ఉమేన్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు ప్రారంభించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

**- రెబ్బన మండలం గోలేటి టౌన్ షిప్ సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో జరిగిన 71వ సీనియర్ మెన్ %డ% ఉమెన్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు ముఖ్య అతిధిగా పాల్గొని, క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు.**

**- ఈ కార్యక్రమానికి తరలివచ్చిన ఎమ్మెల్యే గారికి విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.**

**- ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు జెండా ఆవిష్కరణ చేసి, క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు మాట్లాడుతూ..**

సత్యమేవ జయతే - ఆసిఫాబాద్ ఆసిఫాబాద్ : క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక శక్తిని, సహనాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆమె చెప్పారు. గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులంతా కష్టపడి ప్రాక్టీస్ చేసి రాష్ట్ర స్థాయిలో తమ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ క్రీడల్లో చురుగ్గా పాల్గొని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని ప్రోత్సహించారు. అనంతరం, రాష్ట్రంలోని 10 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను స్పోర్ట్స్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే గారికి పరిచయం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారికి స్పోర్ట్స్ కమిటీ శాలువాతో సన్మానించి,ధన్యవాదములు తెలిపారుఈ కార్యక్రమంలో గోలేటి జియం విజయ భాస్కర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, తిరుపతి, ప్రెసిడెంట్ వంగ మహేందర్, శంకర్, సింగల్ విండో చైర్మన్ కర్నాతం సంజీవ్, మండల అధ్యక్షులు పోటు శ్రీధర్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బ్యాట్ దొంగతనానికి వెళ్లి బాలిక హత్య?



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైన కూకట్ పల్లి, బాలిక హత్య కేసును శుక్రవారం సాయంత్రం పోలీసులు చేదించారు. బాలిక సహస్ర ఇంటి సమీపంలో ఉన్న బాలుడే ఆమెను హత్య చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించారు.కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పదో తరగతి చదువుతున్న బాలుడు సహస్రను దారుణంగా హత్య చేశాడు. ఇక ఈ కేసు విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాలుడు పక్కా పథకం ప్రకారమే బాలిక సహస్రను హత్య చేశాడని.. ఆ తర్వాత తన గురించి ఎవరికి తెలియకుండా.. ఎంతో తెలివిగా వ్యవహరించి తమనే బురిడీ కొట్టించాడని పోలీసులు తెలిపారు. ఇక ఈకేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్‌లు కీలక వివరాలు వెల్లడించా రు.సీపీ అవినాష్,మీడియా సమావేశంలో మాట్లాడు తూ.. మృతురాలు ఇంట్లో ఉన్న బ్యాట్ దొంగతనం చేయడం కోసమే నిందితుడు వారి ఇంటికి వెళ్లాడని తెలిపారు. నిందితుడైన బాలుడు.. సహస్ర వాళ్ల ఇంట్లో కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ని తీసుకుని బయటకు వస్తుండగా.. అక్కడే కూర్చుని టీవీ చూస్తున్న సహస్ర అతడిని చూసి దొంగా.. దొంగా అని అరిచిందని.. దీంతో కంగారుపడ్డ బాలు డు.. సహస్ర అరుపులు ఎవ రైనా వింటే వచ్చి తనను చూస్తారని భయపడి ఆమెను కిందకు తోశాడని తెలిపారు. ఆ వెంటనే తన దగ్గర ఉన్న కత్తితో సహస్రపై విచక్షణార హితంగా దాడి చేసి చంపేశాడని పోలీసులు వెల్లడించారు.ఆ తర్వాత నేరం కప్పిపుచ్చు కోవడానికి బాలుడు చాలా తెలివిగా వ్యవహరించాడని పోలీసులు తెలిపారు.

హత్యకు వాడిన కత్తిని కడిగి దాచాడని.. అలానే తన టీ షర్ట్‌పై రక్తపు మరకలు పడ్డాయని.. తల్లిదండ్రులకు తెలియకుండా వాటిని కవర్ చేసుకుని ఇంట్లోకి వెళ్లి.. స్నానం చేసిన తర్వాత షర్ట్‌ని వాషింగ్ మెషిన్‌లో వేసినట్లు వెల్లడించారు. ఇక బాలుడి వద్ద దొరికిన లేటర్ ఇప్పుడు రాసింది కాదని.. ఎప్పుడో నెల క్రితం రాశాడని.. పోలీసులు తెలిపారు. విచారణ సందర్భంగా నిందితుడు పోలీసులను తప్పు దారి పట్టించాడని చెప్పుకొచ్చారు. అయితే బాలుడు కేవలం బ్యాట్ దొంగతనం కోసమే బాలిక ఇంటికి వెళ్లాడని.. డబ్బులు దొంగతనం చేయలేదని పోలీసులు తెలిపారు. అలానే బాలుడు స్కూల్‌కి సరిగా వెళ్లేవాడు కాదని.. యూట్యూబ్, ఓటీటీల్లో క్రైమ్, థ్రిల్లర్ మూవీలు చూసి.. తనదైన లోకంలో ఉండే వాడని.. వాటి ప్రభావంతోనే దొంగతనానికి ప్లాన్ వేసుకున్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద కత్తి, లేఖ దొరికిందని తెలిపారు.

అయితే బాలుడి తల్లి ముందుగానే దీని గురించి నిందితుడిని ప్రశ్నించిందని.. అప్పుడు నిందితుడు నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావని అన్నాడని నిందితుడి తల్లి తెలిపిందని పోలీసులు చెప్పుకొచ్చారు.

## : ప్రభుత్వ వైపల్యంతో యూరియా కొరత

**- బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు సకాలంలో యూరియా పంపిణీ**

**- బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మదుసూధన్ రెడ్డి**

సత్యమేవ జయతే - కట్టంగూర్ కట్టంగూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యం కారణంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కట్టంగూర్ లో ఎరువుల దుకాణాలతో పాటు పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి స్టాక్ వివరాలను సీఈఓ మల్లారెడ్డిని అడిగి తెలుసు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తుకు రైతులకు సకాలంలో యూరియా అందజేశారని పేర్కొన్నారు. రాష్ట్రం అడిగిన 9.80లక్షల మెట్రిక్ టన్నుల ఇప్పటికే అందజేయడం జలిగిందని, మళ్లీ ఇప్పుడు అదనంగా పంపిచండం జరుగుతుందన్నారు. 1.70లక్షల టన్నుల యూరియా ఇప్పటికీ లెక్కదొరకడం లేదని, మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు కృత్రిమ సృష్టించి వ్యవసాయేతర రంగాలకు దొడ్డిదారినా అమ్ముకున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా యూరియా కొరత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాహకంతోనే రాష్ట్రంలో సమస్య తలెత్తిందన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి తో రాష్ట్రానికి ఎక్కువ యూరియా వచ్చిందన్నారు. గత పది సంవత్సరాల్లో లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత యాసంగిలో మిగిలిన స్టాక్ ఎక్కడుందో బట్టబయలు చేయడం వచ్చిన యూరియాను ఎంత పంపిణీ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట తుంగతుర్తి నియోజకవర్గ ఇన్ చార్జి కడియం రామచంద్రయ్య. కిసాన్ మోర్చారాష్ట్ర నాయకులు భవనం మధుసూధన్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు పాదూరి వెంకట్ రెడ్డి , గున్నాల నాగరాజు, పందులు యాదయ్య, చెరుకు నాగరాజు , అయితే గోపి శివ, వినోద్, అంతటి రాజు ఉన్నారు.

# బ్లేడ్లు మింగిన ఆటోడ్రైవర్.. ఆపరేషన్ లేకుండా బయటకు తీసిన 'గాంధీ' వైద్యులు

**- కుటుంబ కలహాలతో 8 షేవింగ్ బ్లేడ్లు మింగిన ఆటో డ్రైవర్**

**- గాంధీ ఆసుపత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు**

**- ఆపరేషన్ లేకుండానే చికిత్స చేయాలని వైద్యుల నిర్ణయం**

**- ప్రత్యేక వైద్య ప్రక్రియతో మలం ద్వారా బయటకు వచ్చిన 16 బ్లేడ్ ముక్కలు**

**- మూడు రోజుల చికిత్సతో పూర్తిగా కోలుకున్న బాధితుడు**

**- విజయవంతంగా చికిత్స పూర్తి చేసి డిశ్చార్జ్ చేసిన వైద్యులు**




సత్యమేవ జయతే – సికింద్రాబాద్ సికింద్రాబాద్ : సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి వైద్యులు అరుదైన ఘనత సాధించారు. కుటుంబ కలహాల కారణంగా క్షణికావేశంలో 8 షేవింగ్ బ్లేడ్లను ముక్కలు చేసి మింగేసిన ఓ వ్యక్తికి ఎలాంటి శస్త్రచికిత్స చేయకుండానే వైద్యులు తొలగించారు. అత్యంత క్లిష్టమైన ఈ కేసులో వైద్యులు తమ నైపుణ్యంతో మూడు రోజుల్లోనే కడుపులోని 16 పదునైన బ్లేడ్ ముక్కలను సురక్షితంగా బయటకు రప్పించారు.

మౌలాలీ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ ఖాజా (37)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 16న కుటుంబంలో జరిగిన గొడవతో ఆవేశానికి లోనైన ఖాజా 8 షేవింగ్ బ్లేడ్లను రెండేసి ముక్కలుగా చేసి మింగేశాడు. కాసేపటికే కడుపులో తీవ్రమైన నొప్పి రావడంతో తాను బతకనంటూ ఏడవటం మొదలుపెట్టాడు. భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

జనరల్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ సునీల్ కుమార్ నేతృత్వంలోని వైద్య బృందం వెంటనే స్పందించి ఎక్స్‌రే, సీటీ స్కాన్ తీసింది. ఖాజా పొట్టలో బ్లేడ్ ముక్కలు ఉన్నట్టు నిర్ధారించుకున్నారు. తొలుత ఎండోస్కోపీ ద్వారా వాటిని తీయాలని భావించినా, ఆ ప్రక్రియలో అన్నవాహిక, ఇతర అవయవాలకు గాయాలై రక్తస్రావం జరిగే ప్రమాదం ఉందని గుర్తించారు. దీంతో శస్త్రచికిత్స లేకుండానే, ప్రత్యామ్నాయ మార్గంలో చికిత్స అందించాలని నిర్ణయించారు.

వైద్యులు 'ప్రోటాన్ పంప్' అనే ప్రత్యేక వైద్య ప్రక్రియను ఎంచుకున్నారు. ఖాజాకు ఆహారం, నీరు పూర్తిగా నిలిపివేసి, ఇంట్రావీనస్ (ఐవీ) ద్వారా ద్రవాలను ఎక్కించారు. ఈ విధానం ద్వారా బ్లేడ్ ముక్కలు నెమ్మదిగా కదులుతూ మల విసర్జన ద్వారా బయటకు వచ్చేలా చేశారు. మూడు రోజుల పాటు సాగిన ఈ చికిత్సలో, బ్లేడ్ ముక్కలన్నీ పూర్తిగా బయటకు వచ్చేశాయి. అనంతరం మరోసారి ఎక్స్‌రే తీసి కడుపులో ఎలాంటి ముక్కలూ లేవని నిర్ధారించుకున్నాక వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. బాధితుడు పూర్తిగా కోలుకోవడంతో ఈ నెల 21న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశామని, ఆసుపత్రి అడిషనల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ నిన్న మీడియాకు వెల్లడించారు. అత్యంత ప్రమాదకరమైన స్థితిలో ఉన్న రోగి ప్రాణాలను శస్త్రచికిత్స లేకుండా కాపాడిన గాంధీ వైద్యుల బృందాన్ని పలువురు అభినందించారు

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు మాజీ సర్పంచ్ ప్రకాష్ సహకారం అందించడం అభినందనీయమని డీఈవో వెంకటేశ్వర్లు




సత్యమేవ జయతే – కొండాపూర్ కొండాపూర్ : కొండాపూర్ మండలం చెర్ల గోపులారం ప్రాథమిక పాఠశాలలో మాజీ సర్పంచ్ ప్రకాష్ సహకారంతో విద్యార్థులకు టై, బెల్టులు, షూ, బ్యాగులు శనివారం అందజేశారు. సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.30 వెల విలువైన సామాగ్రి విద్యార్థులకు అందించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి లింబాజి, మండల విద్యాధికారి దశరథ్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి, పిఆర్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, ప్రదీప్ అంగన్వాడి టీచర్ అనసూయ, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ రాములు, వార్డు మెంబర్లు శ్రీనివాస్ గౌడ్ విజయ రావు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద తాకిడి!

### 16 గేట్లు ఎత్తివేసిన అధికారులు!



సత్యమేవ జయతే – నిజామాబాద్

నిజామాబాద్ : నిజామాబాద్‌లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగు తుంది. శనివారం ప్రాజెక్టులో 16 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 80,000 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 78,812 క్యూసెక్కులుగా ఉంది. 16 గేట్ల ద్వారా 49,280 క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 6,500 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా 1,500 క్యూసెక్కు లు, ఇందిరమ్మ వరద కాలువ ద్వారా 20,000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1,091 అడుగులు, ప్రస్తుతం 1,090.8 అడుగుల వద్ద ఉంది. మొత్తం నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు, ప్రస్తుత నిల్వ 79.65 టీఎంసీలు నమోదు అయ్యింది. ప్రాజెక్ట్ అధికారులు వరద ప్రవాహాన్ని సమర్థవంతంగా నియంత్రిస్తూ, ఆగమాన నివారణ చర్యలను జాగ్రత్త గా కొనసాగిస్తున్నారని తెలిపారు.

కొట్టుకుపోయిన మూల స్థానం కాజ్ వే కొనసాగు తున్న భారీ వర్షాలు, వరద నీరు అధికమవడంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాజ్‌వే, కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మూలస్థానం వద్ద శు క్ర వారం ఉదయం ఒక్కసారి గా ధ్వంసమయ్యింది. 21 తూరలతో నిర్మించిన ఈ కొత్త కాజ్‌వే పూర్తిగా వరద నీటికి కొట్టుకుపోయి అన్ని తూరలుధ్వంసమయ్యాయి.

ఈ కాజ్‌వే కిందుగా రావుల పాలెం మండలం ఊబు లంక గ్రామ పంచాయతీకి చెందిన తోకలంక జల దిగ్బంధం ఉంది, దీంతో వందలాది ఎకరాల పంట భూములు ముంపుకు గురయ్యాయి. తోకలంకతో పాటు జొన్నాడ, మూలస్థానం, చొప్పెల్ల లంకలకు చెందిన పంటలు కూడా ధ్వంసం అయ్యాయి. క్రమంలో కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్ కాజ్‌వే వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

జలదిగ్బంధంలోని ప్రజలు రాకపోకలు కొనసాగించే దుకు నాలుగు పడవలు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో, రూరల్ సీఐ మరియు స్థానిక అధికారు లతో ఆర్డిఓ చర్చించి, ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండటానికి తగిన చర్యలు చేపట్టారు. అలాగే, దారి పొడచనా ప్రాంతాల్లో వరద ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఊబులంక పంచాయతీ అధికారులు, విఆర్వోలు స్థానంలో ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారు లు కు నివేదిస్తున్నారు.

## మహిళలకు డబుల్ బొనంజా.. పండక్కి ఒకటి కాదు రెండు చీరలు!



సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పింది. రాబోతున్న పండుగలను దృష్టిలో పెట్టుకుని బతుకమ్మ పండుగ సందర్భంగా ఈసారి మహిళలకు కానుక ఇవ్వడానికి రెడీ అవుతోంది.

ప్రభుత్వం తరఫున ఈసారి మహిళలకు రెండు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది.

– బతుకమ్మకు మహిళలకు చీరల పంపిణీ

గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరుతో ప్రతి బతుకమ్మ పండుగకు చీరలను మహిళలకు కానుకగా ఇచ్చేవారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో దసరా సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి సిద్ధమవుతోంది. ఈ చీరల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి మహిళా పొదుపు సంఘాలను భాగస్వామ్యం చేసింది. రేవంత్ ప్రభుత్వం పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు ఉచితంగా రెండు చీరలు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తోంది.

– సిరిసిల్ల నేతన్నలతో 65 లక్షల చీరల తయారీ

ఇప్పటికే సిరిసిల్ల నేతన్నలకు ఈ మేరకు ఆర్డర్లు జారీ చేసిన సర్కార్ మొత్తం 65 లక్షల చీరల తయారీని చేయిస్తోంది. సిరిసిల్లలోని నే ఏడాది పొడుగునా ఉపాధి కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చింది. ఈ హామీ అమలులో భాగంగా ప్రస్తుతం వీరికి ఇందిర మహిళా శక్తి పథకం కింద చీరల తయారీకి ఆర్డర్ ఇచ్చింది. ఈ పథకం కోసం 318కోట్ల రూపాయలను కేటాయించి ఇందిరమ్మ చీరలను ఉత్పత్తి చేస్తుంది.

– ఇందిర మహిళా శక్తి పథకంతో సిరిసిల్ల నేతన్నలకు ఉపాధిబి తెలంగాణ సర్కార్ అందించే ఈ పథకం వల్ల సుమారు 6 వేల మంది కార్మికులు నెలకి 20వేల చొప్పున సంపాదిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే బతుకమ్మ పండుగ నేపథ్యంలో సిరిసిల్ల నేతన్నలు దాదాపు 30 లక్షల చీరలను ఉత్పత్తి చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యార్ ఈ చీరలు ఉత్పత్తిని పర్యవేక్షిస్తున్నారు.

– ఒకటి కాదు రెండు చీరలను సిద్ధం చేస్తున్న తెలంగాణా సర్కార్

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అందించిన చీరలు నాసిరకం చీరలు గా ఉన్నాయని ఆరోపణలు వచ్చిన క్రమంలో, ప్రభుత్వ హయాంలో అటువంటి పరిస్థితి లేకుండా నాణ్యమైన బట్టతో చీరలను నేయిస్తున్నారు. ఈసారి బతుకమ్మ పండుగకు మహిళా సంఘాల మహిళలకు ఇచ్చే ఈ చీరల ధర ఒక్కొక్కటి ఎనిమిది వందల రూపాయలు గా ఉంటుందని చెబుతున్నారు. గత ప్రభుత్వం ఒక చీర ఇస్తే ఈ ప్రభుత్వం రెండు చీరలను ఇచ్చి బతుకమ్మ పండుగ కానుక ఇస్తుందని చెబుతున్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్ట్?



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : ఆన్లైన్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నాడన్న ఆరోపణలతో కర్ణాటక ఎమ్మెల్యే కెసి వీరేంద్ర ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. శనివారం సిక్కిం లోని గ్యాంగ్ టక్ లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు.ఎమ్మెల్యే తో పాటు ఆయన అనుచరుల ను కూడా ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

వీరేంద్రకు చెందిన అనేక ప్రదేశాలపై ఈడీ దాడులు చేసి దాడుల్లో రూ.12 కోట్లకు పైగా నగదు, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు ఒక కోటి కంటే ఎక్కువ విదేశీ కరెన్సీని సైతం స్వాధీనం చేసుకున్నారు.

బెంగళూరులోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆగస్టు 22- 23 తేదీలలో దేశవ్యాప్తంగా ఒక పెద్ద ఆపరేషన్ చేపట్టింది. అక్రమ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ రాకెట్‌ను ఛేదించిం ది. ఈ కేసు కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా ఎమ్మెల్యే కెసి వీరేంద్ర, అతని సన్నిహి తులకు సంబంధించినది. గ్యాంగ్‌టక్, చిత్రదుర్గ, బెంగళూరు, హుబ్లి, జోధ్‌పూర్, ముంబై, గోవా సహా 31 ప్రదేశాలలో ఈడీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. గోవాలో కూడా పప్పీస్ క్యాసినో గోల్డ్, ఓషన్ రివర్స్ క్యాసినో, పప్పీస్ క్యాసినో ప్రైడ్, ఓషన్ 7 క్యాసినో, బిగ్ డాడీ క్యాసినో అనే ఐదు పెద్ద క్యాసినోలలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఈ దాడిలో ఈడీ దాదాపు రూ.12 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. అందులో రూ.1 కోటి విదేశీ కరెన్సీ, రూ.6 కోట్ల విలువైన బంగారం, 10 కిలోల వెండి, నాలుగు లగ్జరీ కార్లు ఉన్నాయి.వీటితో పాటు, 17 బ్యాంకు ఖాతాలు, 2 లాకర్లను సీజ్ చేసింది.

ఎమ్మెల్యే వీరేంద్ర కింగ్567, రాజా567 వంటి అనేక ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్‌లను నడుపుతున్నాడని దర్యాప్తులో తేలింది. అతని సోదరుడు కె.సి. తిప్పస్వా మి దుబాయ్ నుంచి డైమండ్ సాఫ్టెక్, టిఆర్ఎస్ టెక్నాలజీస్, ప్రైమ్ 9 టెక్నాలజీస్ అనే మూడు కంపెనీల ద్వారా ఈ వ్యాపా రాన్ని నిర్వహిస్తున్నాడు. మరో సోదరుడు కె.సి. నాగరాజ్, అతని కుమారుడు పృథ్వీ ఎన్. రాజ్ కూడా ఈ పనిలో పాలుపంచుకున్నట్లు చెబుతున్నారు. ఈ దాడుల సమయంలో ఈడీ అనేక ముఖ్యమైన పత్రాలు, ఆధా రాలను కూడా కనుగొంది. అక్రమ ఆదాయాన్ని వేర్వేరు విధానాల ద్వారా వైట్ మనీగా చూపించడా నికి ప్రయత్నాలు జరుగుతు న్నాయని స్పష్టమైంది.

## పనుల జాతరతో రాష్ట్రం అంతటా పండుగ వాతావరణం

**- ములుగు జిల్లాలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క**

**- పనుల జాతరలో భాగస్వామ్యం అవుతున్న ప్రజాప్రతినిధులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు**

**- కమీషనర్ నుంచి కారోబార్ వరకు అధికారులందరికి అభినందనలు- మంత్రి సీతక్క**




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : పనుల జాతరతో ఊరురా బతుకమ్మ పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గాల వ్యాప్తంగా ఉత్సాహంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతున్నాయి. రెండో రోజు పనుల జాతరలో భాగంగా ములుగు జిల్లా మల్లంపల్లి శ్రీనగర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క శనివారం నాడు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత జె.డి. మల్లెంపల్లి మండలంలోని ఎం.డి. గౌస్ పల్లెలో నిర్మాణం పూర్తి చేసుకున్న కల్వర్ట్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, సుస్థిరత లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ఆద్వర్యంలో శుక్రవారం నాడు పనుల పండగా మొదలైఇంది. ఉపాధి అవకాశాలను పెంచుతూ, మౌలిక సదుపాయాలను విస్తరించే దిశగా పనుల జాతర ముందుకు సాగుతోంది. మొదటి రోజు పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ.205 కోట్లతో మొత్తం 13,552 పనులు ప్రారంభించబడగా, రూ.1994 కోట్ల నిధులతో 88,037 అభివృద్ధి పనులకు అనుమతి పత్రాలు జారీ అయ్యాయి. మొత్తంగా రాష్ట్రంలో 1,01,589 పనులు రూ.2199 కోట్ల నిధులతో ప్రారంభమవడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది.

ఇప్పటి వరకు 65 మందికిపైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పనుల జాతరలో భాగస్వామ్యం కావడం విశేషం. ప్రజల భాగస్వామ్యంతో ఊరూరా బతుకమ్మ పండగగా పనుల జాతర మారింది. పనుల జాతరను మంచి సమన్వయంతో సక్సెస్ సాధించిన పంచాయతీరాజ్ కమిషనర్ నుండి పంచాయతీ కార్యదర్శి, కారోబార్ వరకు అందరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి ప్రతి కుటుంబానికి వేతనముతో కూడిన పనిని కల్పించడం ద్వారా మౌలిక వసతుల కల్పన, ఉత్పాదకత పెంపు, సుస్థిరమైన ఆస్తుల సృష్టి లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు ప్రజా విజయోత్సవానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రములోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, సహచర మంత్రులు పాల్గొనడం ఎంతో సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారుల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం ఘన విజయం సాధించిందని అన్నారు.ఈ విజయానికి తోడ్పడిన ప్రజాప్రతినిధులందరికీ మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు

### అన్న అడుగు జాడలో తమ్ముడురక్త రక్తదానం




సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్ రాజస్థాన్ లో రక్తదానం చేసిన ప్రముఖ సామాజిక సేవ కర్త ఓం ప్రకాష్ గారి తమ్ముడు రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ అన్నతమ్ముళ్లకు అభివందనాలు తెలుపుతున్న అభిమానులు నాగల్ గిద్ద మండల పరిధిలోని ఉటుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కర్త ఓం ప్రకాష్ గారి తమ్ముడు రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా రాజస్థాన్ రాష్ట్రంలో ఉద్యోగం చేస్తున్నారు.రాజస్థాన్ రాష్ట్రంలో ఓ వ్యక్తికి రక్తం అవసరం ఉందని చెబితే వెను వెంటనే స్పందించి ఆపద్బాంధవుడిలా హాస్పిటల్ కు వెళ్లి రక్తం అందించి ఓ ప్రాణాన్ని కాపాడిన రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కు ఎందరో కృతజ్ఞతలు తెలిపారు.

## : భక్తులచే కిటకిటలాడిన శనైశ్చరాలయం









సత్యమేవ జయతే మోమిన్ పేట్. మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో వెలసిన శనైశ్చర స్వామి ఆలయం భక్తులచే కిటకిటలాడింది. ఈ సంవత్సరం శ్రావణ మాసం చివరి శని అమావాస్యను పురస్కరించుకుని
శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన నువ్వుల నూనె, నల్లని వస్త్రము, పూలు, పండ్లు సమర్పించి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలె యాదయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. శ్రావణ మాస చివరి శని అమావాస్య సందర్భంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారని నిర్వాహకులు తెలిపారు. భక్తుల కొరకు అవసరమైన మంచినీటి సౌకర్యం, అన్ని వితరణ, పార్కింగ్ సౌకర్యం కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి నరెందర్ తెలిపారు. భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మోమిన్ పేట సీఐ వెంకట్ సమక్షంలో పోలీసు బృందం సహకరించారని ఈఓ తెలిపారు.

## అక్రమ మైనింగ్ లారీ ఢీకొని అక్కడికక్కడే మృతిచెందిన గాజుల గూడెం గ్రామానికి చెందిన కొత్త గొల్ల రాములు



సత్యమేవ జయతే – కొండాపూర్ కొండాపూర్ : నేడు గుంతపల్లి గ్రామ శివారులలో మైనింగ్ లారీ ఢీకొని గాజుల గూడెం గ్రామానికి చెందిన కొత్త గొల్ల రాములు అనే వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది ఘటనా స్థలాన్ని పరిశీలించిన స్వేరోస్ నెట్వర్క్ సంగారెడ్డి డిస్టిక్ స్పోక్ పర్సన్ మల్లేష్ గౌడ్ ఆయన తీవ్ర దిబ్భ్రాంథికి గురయ్యారు రోడ్లన్నీ గుంటలమయం కాగా మైనింగ్ లారీ డ్రైవర్లు అతివేగంతో నడపడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలియజే వీటిపై వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం అయితే ఎంతటి ఉద్యమానికైనా వెనుకటగేయమని హెచ్చరించారు.

# ZPHS% నారాయణ ఖేడ్ పాఠశాలలోని 875 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణి

సత్య మేవ జయతే నారాయణ ఖేడ్
అందించడంతోపాటు కెరీర్ గైడెన్స్ %ు% ప్రయాణ భద్రత %ు% నారీ శక్తి తదితర అవగాహన నిర్వహించడానికి వచ్చేసిన
గౌరవ శ్రీ శాసనసభ్యులు సంజీవరెడ్డి గారు, గౌరవ శ్రీ %వీతీ% పారితోష్ పంకజ్ %×ూూ% గారు, గౌరవ శ్రీ ఉమా హారతి సబ్ కలెక్టర్ గారు, డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ చైర్మన్ %=వఅవవ +తీుఎవ% గారికి %వీం. ూ%. అనుపమ రెడ్డి
ఉమెన్స్ %ు% చైల్డ్ రైట్స్ అడ్వకేట్ పాఠశాల %స్త్రష్టఎ% కిషోర్ గారు పాల్గొన్నారు .. విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి సాధ్యమని అందుకోసం తాను కృషి చేస్తుంటానని నారాయణఖేడ్ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాలు ముందున్నారని అందుకే ఓపెన్ డిగ్రీ ఐటిఐ లాంటి కళాశాల కోసం కృషి చేస్తున్నానన్నారు . పాఠశాలలో చదవడం నాకు ఆనందంగా ఉందని మీరంతా ఉన్నత స్థాయికి ఎదగాలని డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు మరియు డిగ్రీ ఫౌండేషన్ రావడానికి కృషి చేసిన చంద్రశేఖర్ ఆచార్య కృషిని ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లా సపెండెంట్ ఆఫ్ పోలీస్ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ విద్యార్థులు షారికం సుదీర్ఘంగా ఉండి ఆత్మ చేతన్యంతో అన్ని విషయాలు ముందు ఉండాలని రోడ్డు రవాణా భద్రతలను మరియు డ్రగ్స్ లాంటి వాటిని పట్ల జారుతూ ఉండాలని వారు సూచించారు. సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అందుకు మీరంతా ఉన్నత విద్యావంతులు కావాలని వారు కోరారు . విద్యార్థి దశలోనే తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ప్రతిభను పెంపొందించుకోవాలని వారు సూచించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలను మెచ్చి డిగ్నిటీ డ్రై ఫౌండేషన్ చైర్మన్ రేణిగ్రేస్ గారి మిత్రబృందం 30 వేలను పాఠశాలకు బహుమానంగా అందించారు. అదేవిధంగా అమ్మాయిలకు ఆరోగ్య సామాగ్రిని అందించారు . రాబోవు రోజుల్లో పాఠశాలను దత్తత తీసుకుంటామని ఈ సందర్భంగా డిగ్నిటీ ఫౌండేషన్ వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరెడ్డి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై విద్యా చరణ్ రెడ్డి తోపాటు నాయకులు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య,వెంకటరావు రాజశేఖర్ దన్సింగ్, సంగ్రామ్ రాజయ్య జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం తప్పనిసరి...

## పండగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి...

## శాంతియుత పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి...

## గణేష్ ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత....

## ప్రజలు సహకారం చేయాలి..






వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి.. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. ప్రతినిధి :గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వివిధ మతాల ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, "సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడానికి పోలీసులతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరం. పండుగల సమయంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ, శాంతి పరిరక్షణలో భాగస్వాములు కావాలి. శాంతియుత వాతావరణం, సురక్షితమైన సమాజం మనందరి సామూహిక బాధ్యత" అని తెలిపినారు. శాంతి కమిటీ సభ్యులు సమాజంలో శాంతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని, ఈ సమావేశాలు మతాల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు.

భద్రతా చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గణేష్ ఉత్సవాల సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు:

మండపాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలి. ఎలక్ట్రికల్ వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, షార్ట్ సర్క్యూట్లు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి. పౌరుల భద్రత కోసం మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.. నిమజ్జనం సమయంలో రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి. వదంతులపై అప్రమత్తత"సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న అవాస్తవ సమాచారం, వదంతులను ప్రజలు నమ్మవద్దు. అలాంటి సందేహాలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని ఆయన హెచ్చరించారు. అల్లర్లను రెచ్చగొట్టే సందేశాలు, పోస్టులు పెట్టేవారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య ఎదురైనా పోలీసులు 24 గంటలూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. "మీ సమస్యలను ధైర్యంగా చెప్పండి, వాటి పరిష్కారానికి మా పూర్తి సహకారం అందిస్తాం. పండుగను జరుపుకునేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, సౌండ్ సిస్టమ్స్ విషయంలో కోర్టు ఆదేశాలను గౌరవించాలని" ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, పీస్ కమిటీ సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు..

## ఇక ట్రాఫిక్ రూల్స్ మరింత కఠినం.. చెల్లించని చలాన్‌లపై మరిన్ని ఛార్జీలు!

ఆ రాష్ట్ర ప్రభుత్వం పౌరుల సౌలభ్యం కోసం ఈ–చలాన్ వ్యవస్థను ప్రారంభించింది. దీని సహాయంతో వాహన యజమానులు ఇంట్లో కూర్చొని చలాన్ చెల్లించవచ్చు. వారు ఏ కార్యాలయాన్ని సందర్శించాల్సిన అవసరం లేదు. దీని కోసం మీరు రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్..
%ుతీఞటటఅఎ జష్ట్రుశ్రీశ్రీఖఅ =బశ్రీవ%: ఇక ట్రాఫిక్ రూల్స్ మరింత కఠినం.. చెల్లించని చలాన్‌లపై మరిన్ని ఛార్జీలు!ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ట్రాఫిక్ నిబంధనల విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. మీరు ఉత్తరప్రదేశ్‌లో ఉండి వాహనం నడుపుతున్నప్పుడు చలాన్ జారీ చేస్తే వెంటనే దానిని చెల్లించాలి. ఎందుకంటే ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ఇప్పుడు చెల్లించాల్సిన చలాన్లపై భారీ జరిమానా విధించడానికి సిద్ధమవుతోంది. దీని కోసం శాఖ 1 నెల కాలపరిమితిని నిర్ణయించింది. %ూఎష్ట్రశీశీశ్రీ ఎశీశ్రీఅఖుఎం%: భారీ వర్షాలు.. 10 జిల్లాల్లో పాఠశాలలు బంద్.. ఆ ప్రభుత్వం కీలక ఆదేశాలు!
అంటే, యుపిలో జారీ చేసిన ఒక నెలలోపు చలాన్‌ను చెల్లించడం తప్పనిసరి. లేకుంటే ఆ తర్వాత ఆలస్య రుసుము విధించే నిబంధన ఉంది. ఈ నియమాన్ని పాటించడంలో ఆలస్యం చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఈ కొత్త నియమం ఇప్పుడు అమలు చేస్తోంది. మీ వాహనం చలాన్‌లను సకాలంలో చెల్లించుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటి నిబంధనలు రానున్న రోజులలో అన్ని రాష్ట్రాలలో కూడా అమలు అయ్యే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఆగస్టు 10 నుండి కొత్త చలాన్ రికవరీ విధానం అమలులోకి వచ్చిందని రవాణా కమిషనర్ బ్రజేష్ నారాయణ్ సింగ్ తెలిపారు. ఈ ఆలస్య రుసుము చలాన్ మొత్తంలో 5 నుండి 10 శాతం వరకు ఉంటుంది. అంటే రూ. 1,000 చలాన్ జారీ చేస్తే దానిపై రూ. 50 నుండి రూ. 100 వరకు ఆలస్యంగా జరిమానా విధించవచ్చు. డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ఇప్పుడు వాట్సాప్ చాట్‌బాట్ (8005441222) ద్వారా వాహన యజమానుల మొబైల్‌కు నేరుగా ఈ–చలాన్ నోటీసు పంపుతున్నారు ఆ రాష్ట్ర ట్రాఫిక్ పోలీసులు. మొదటి దశలో జనవరి 2024 నుండి జూలై 2025 వరకు ఉన్న చలాన్‌ల గురించి సమాచారం పంపిస్తారని డిపార్ట్‌మెంట్ చెబుతోంది. దీని తర్వాత రెండవ దశలో 2022, 2023 సంవత్సరాల పెండింగ్ చలాన్‌ల గురించి సమాచారం కూడా అందుతుంది. దీనితో పాటు వాహన యజమానులు చాట్‌బాట్ ద్వారా తమ చలాన్‌ను తనిఖీ చేయవచ్చు.

## ఐదేళ్ల కిందట బ్యాన్ అయిన టిక్‌టాక్ భారత్‌లోకి మళ్లీ వస్తుందా?

%ఱఅఎశీఎ%: టిక్‌టాక్ వెబ్‌సైట్ ప్రస్తుతం చాలా మందికి అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అందులోని లింక్‌లు ఓపెన్ కావడం లేదని చాలామంది చెబుతున్నారు. టిక్‌టాక్‌పై నిషేధం అధికారికంగా ఎత్తివేస్తుందా? లేదా ఏదైనా సాంకేతిక లోపం వల్ల ఇది జరుగుతుందా అనేది స్పష్టత లేదు.. %భారతదేశంలో ఐదేళ్ల క్రితం నిషేధించిన టిక్‌టాక్ ఇప్పుడు తిరిగి వస్తున్నట్లు కనిపిస్తోంది. 2020 వరకు భారతదేశంలో నంబర్ వన్ షార్ట్ వీడియో ప్లాట్‌ఫామ్‌గా ఉన్న చైనాకు చెందిన టిక్‌టాక్ వెబ్‌సైట్ ఇప్పుడు భారతదేశంలో చాలా చోట్ల తెరవడానికి అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే టిక్‌టాక్ యాప్ స్వయంగా అందుబాటులోకి రాలేదు. టిక్‌టాక్ వెబ్‌సైట్ మాత్రమే ఓపెన్ అవుతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం లేదా టిక్‌టాక్ నుండి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. టిక్‌టాక్ అనేది చిన్న వీడియోలకు ప్రసిద్ధి చెందింది. చైనీస్ కంపెనీ బైటెన్స్ యాజమాన్యంలోని టిక్‌టాక్, చైనాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ సమయంలోనే ప్రజాదరణ పొందింది. 2020లో భారతదేశంలో 200 మిలియన్లకు పైగా ప్రజలు టిక్‌టాక్ క్రియాశీల వినియోగదారులుగా ఉన్నారు. అయితే 2020లో గల్వాన్ లోయలో చైనా సైనికులు, భారత సైనికుల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత టిక్‌టాక్‌తో సహా అనేక చైనీస్ యాప్‌లను భారతదేశం నిషేధించింది. గత ఐదు సంవత్సరాలలో టిక్‌టాక్ స్థానంలో ఇన్‌స్టా, షార్ట్స్ వచ్చాయి. టిక్‌టాక్ వెబ్‌సైట్ ప్రస్తుతం చాలా మందికి అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అందులోని లింక్‌లు ఓపెన్ కావడం లేదని చాలామంది చెబుతున్నారు. టిక్‌టాక్‌పై నిషేధం అధికారికంగా ఎత్తివేస్తుందా? లేదా ఏదైనా సాంకేతిక లోపం వల్ల ఇది జరుగుతుందా అనేది స్పష్టత లేదు. అయితే అమెరికా భారతదేశంపై 50% సుంకం విధించిన తర్వాత, భారతదేశం %–% చైనా మధ్య సంబంధాలు మరింత స్నేహపూర్వకంగా మారాయి. విదేశాంగ మంత్రి చైనాకు వెళ్లారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 31న చైనాను సందర్శించనున్నారు.
అరుదైన భూమి ఖనిజాలపై చైనా తన ఆంక్షలను కూడా ఎత్తివేసింది. ఈ పరిణామాలన్నీ భారతదేశం %–% చైనా సాధారణ సంబంధాన్ని ప్రారంభించాయని సూచిస్తున్నాయి. చైనా యాప్‌లపై భారతదేశం తన నిషేధాన్ని ఎత్తివేసినా ఆశ్చర్యం లేదు. దీనిపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం టిక్‌టాక్‌ను అన్‌బ్లాక్ చేస్తూ ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. అలాంటి ఏదైనా ప్రకటనలు పూర్తిగా తప్పు అని కేంద్రం తెలిపింది. ఇలాంటి వార్తలు పుదారి పట్టివని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. టిక్‌టాక్ వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయవచ్చని చాలా మంది వినియోగదారులు నివేదించిన తర్వాత ఈ స్పష్టత వచ్చింది. అయితే, వారు చైనా ఆధారిత ప్లాట్‌ఫామ్‌లో వీడియోలను చూడటానికి లాగిన్ అవ్వలేకపోయారు. వీడియో–స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యాప్ యాప్ స్టోర్‌లలో అందుబాటులో లేదు.

## పురుషుల్లో లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆకు ఇది.. కనిపిస్తే విడిచిపెట్టకండి..!



మన ఆరోగ్యానికి ఆకుకూరలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. కనుకనే వైద్యులు సైతం రోజూ ఒక ఆకుకూరను కచ్చితంగా తినాలని సూచిస్తుంటారు. ఈ క్రమంలోనే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఆకుకూరల్లో పొన్నగంటి కూర కూడా ఒకటి. ఈ ఆకుకూరలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ ఆకుకూరను తింటే పురుషులకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. పొన్నగంటి ఆకులో విటమిన్లు బి6, సి, విటమిన్ ఎ తోపాటు రైబో ఫ్లేవిన్, ఫోలేట్, మెగ్నిషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

**రోగ నిరోధక శక్తికి..**

పొన్నగంటి ఆకులను తింటే శరీర రోగనిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే ఈ ఆకు కూరను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. బ్రాంకైటిస్, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు ఈ ఆకులను తింటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా పొన్నగంటి ఆకుల రసంలో తేనె కలిపి తీసుకుంటే ఆయా శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎముకల పెరుగుదలకు కూడా ఈ ఆకుకూర ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ ఆకుల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు ఉన్నవారు ఈ ఆకులను తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**పురుషుల లైంగిక శక్తికి..**

పొన్నగంటి ఆకులను తింటే శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి ఈ ఆకులకు ఉంటుంది. పొన్నగంటి ఆకులను తరచూ తింటుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అలాగే ఈ ఆకులను తినడం వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. పురుషులకు కావల్సినంత శక్తిని అందించడంలో ఈ ఆకులు ఎంతో పనిచేస్తాయి. పొన్నగంటి కూరను పురుషులు తరచూ తింటుంటే లైంగి సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. అలాగే పురుషుల్లో ఏర్పడే జీవక్రియా లోపాలు కూడా సవరించబడతాయి. దీంతో మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు.
బరువు తగ్గేందుకు, పెరిగేందుకు..

పొన్నగంటి ఆకు సన్నగా ఉండే వారిని లావుగా చేస్తుంది. లావుగా ఉండే వారు బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఈ ఆకులను నేరుగా తింటే బరువును తగ్గించుకోవచ్చు. అదే నెయ్యి, కందిపప్పుతో కలిపి తింటే బరువు పెరుగుతారు. ఇలా రెండు రకాలుగా ఈ ఆకులు పనిచేస్తాయి. శరీరంలోని కొవ్వును ఈ ఆకులు నియంత్రిస్తాయి.

పొన్నగంటి ఆకులను తినడం వల్ల దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. కంటి కలకలు, కురుపులతో బాధపడేవారు ఈ ఆకులను బాగా కడిగి కళ్ల మీద పెట్టుకుంటే ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పొన్నగంటి ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## ఉలవలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..? తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



ప్రాచీన కాలం నుంచి ఉలవలను మనం ఆహారంగా ఉపయోగిస్తున్నాం. ఉత్తర భారత దేశంలోనూ చాలా మంది ఉలవలను తింటుంటారు. దీంతో పలు రకాల వంటకాలను చేయవచ్చు. ఉలవలతో చేసే చారు ఎంతో రుచిగా ఉంటుంది. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, కార్బొహైడ్రేట్లు, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఉలవలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. షుగర్ ఉన్నవారికి ఉలవలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఉలవలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ కూడా తగ్గుతుంది.

**మూత్రాశయ సమస్యలకు..**

ఉలవలు మనకు పలు రకాల రంగుల్లో లభిస్తాయి. అయితే ఎరుపు రంగులో ఉండే ఉలవలను చాలా మంది వాడుతుంటారు. నవ ధాన్యాల్లో ఉలవలు కూడా ఒకటిగా పేరుగాంచాయి. ఉలవలతో కషాయం లేదా చారు చేసి తాగుతుంటే మూల వ్యాధి తగ్గుతుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. శరీరంలో ఉన్న కఫం అంతా కరిగిపోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి హితకరంగా ఉంటుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. స్త్రీలకు నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఉలవలతో నీళ్లను లేదా చారును తయారు చేసి తింటుంటే గాల్ స్టోన్స్, కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. ఇవి ఆకలిని పుట్టిస్తాయి. అజీర్తి సమస్యను తగ్గిస్తాయి.

**కంటి చూపు పెరుగుతుంది..**

ఉలవలను తింటుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు ఉండవు. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఉలవల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక ఎదిగే పిల్లలకు ఇవి చక్కని ఆహారంగా పనిచేస్తాయి. ఉలవల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం తయారయ్యేలా చేస్తుంది. ఉలవల్లో మాలిబ్డినం అనే ఖనిజం కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది రోగాల నుంచి మనల్ని రక్షిస్తుంది. ఉలవలను ఉడకబెట్టి లేదా మరిగించి నీళ్లను లేదా కషాయం వంటివి చేసుకుని తాగాల్సి ఉంటుంది. ఉలవలను పొట్టు తీయకూడదు, వేయించకూడదు.

**అలా చేస్తే వాటిల్లో ఉండే పోషక విలువలు నశిస్తాయి..**

ఉలవలను మొలకెత్తించి తింటే వాటిల్లో ఉండే పోషకాలు గణనీయంగా పెరుగుతాయి. ఉలవలను తింటే ఆకలి పెరుగుతుంది. ఏ ఆహారం కూడా తినాలనిపించని వారు ఉలవలను తింటుంటే నాలుకకు రుచి తెలుస్తుంది. వీటిని తింటే కఫం పలుచగా మారి బయటకు వస్తుంది. దీంతో దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం పోతుంది. కళ్లు నీరు కారడం తగ్గుతుంది. కళ్లలో వచ్చే పుసులు తగ్గుతాయి. మూత్రాశయంలో తయారయ్యే రాళ్లను కూడా ఉలవలు బయటకు పంపిస్తాయి. తరచూ వెక్కిళ్లు వస్తుంటే ఉలవలను తింటే తగ్గిపోతాయి. ఉలవలను తింటే మల విసర్జన సాఫీగా జరుగుతుంది. ఉలవలు సహజంగానే శరీరంలో వేడిని పుట్టిస్తాయి. కనుక వేడి శరీరం ఉన్నవారు వేసవిలో వీటిని తింటే వీటికి తోడుగా మజ్జిగను కూడా తీసుకోవాలి. దీంతో శరీరం అతి వేడి చేయకుండా ఉంటుంది.

# పొట్ట చెత్తబుట్ట కాదు







మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. అందుకే.. 'ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం' అన్న స్పృహతో ఉండాలి. మన పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. పౌష్టికాహార నిపుణుల సూచనలతో ముందుకు సాగాలి. జీవిత రథయాత్ర సాఫీగా సాగిపోవడానికి అనుసరించాల్సిన ఆహార నియమాల గురించి అవగాహన ఉండాలి. దీపూ,

ఎలా ఉన్నావు?"

"బానే ఉన్నాను డాక్టర్".

"నేను చెప్పినట్టు చేశావా? ఉదయం నాలుగు చపాతీలు, సాయంత్రం నాలుగు చపాతీలు తీసుకోమన్నాను. తీసుకున్నావా? అలాగే తాజా పండ్ల రసం ఒక గ్లాసు తీసుకోమన్నాను. దాంతోపాటు రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీళ్ల మరిచిపోకుండా తాగమన్నాను. నేను చెప్పిన ఆరోగ్యసూత్రాలను పాటించావా?"

" ఆ.. పాటించాను డాక్టర్..".

"వారం దాటిందనుకుంటాను. నువ్వు ఏమైనా బరువు తగ్గావా?"

" లేదు డాక్టర్.."

"అదేంటి?"

"లేదు డాక్టర్. మరి కాస్త పెరిగాను. ఇప్పుడు నేను.." తను పెరిగిన బరువు గురించి చెప్పింది దీపు.

" అదెలా? చాలామందికి ఇదే సిఫారసు చేశాను. మంచి రిజల్ట్‌తో తిరిగి వచ్చారు. ఇంతకూ నేను చెప్పిన ప్రణాళికను అమలుచేశావా?"

"ఆ డాక్టర్%ౄ% ఉదయం నాలుగు చపాతీలు, రాత్రి నాలుగు చపాతీలు తీసుకోమన్నారు. దానితో లంచ్‌కి ముందు ఒకసారి, డిన్నర్ తర్వాత ఇంకోసారి తీసుకున్నాను. స్విగ్గీలో ఆర్డర్ పెట్టాను. టైమ్‌కి వచ్చేసేవి".

ఈ మాటలకు స్పృహ తప్పి పడిపోవటం డాక్టర్ వంతయ్యింది.

ఇది సరదాకు అల్లిన కథయినా చాలామంది వ్యక్తులు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. తగిన ఆహార నియమాలను పాటించటం లేదు. శరీరాన్ని క్రమబద్ధంగా ఉంచుకోవటం లేదు. డైటింగ్‌లు, ఉపవాసాలు అంటున్నారు. అవైనా సరిగ్గా చేస్తున్నారా అంటే సంతృప్తికరమైన సమాధానం కనిపించదు.

ప్రజలు తమ వ్యక్తిగత అభిరుచుల మేరకు వివిధ ఆహారాలను ఇష్టపడతారు. కొంతమంది రోజువారీ ఆహారాన్ని ఎక్కువ తీసుకుంటే, మరికొంతమంది ఆహారం తక్కువ తీసుకుని చిరుతిళ్లు ఎక్కువ తింటారు. బరువు పెరిగిపోతామన్న భయంతో ముద్ద ముద్ద లెక్కపెట్టుకుని తినే వాళ్లూ ఉంటారు. కొంతమంది గిర్నీలో మాదిరిగా నోట్లో ఏదో ఒకటి వేసుకుని ఎప్పుడూ నములుతూ కనిపిస్తారు. తినే పదార్థం ఏమిటనే అంశంపైన వాళ్లకు పెద్దగా పట్టింపు ఉండదు. కానీ, ఎవరైనా తాము తినే పదార్థాన్ని ఎంచుకోవటంలోనూ, దాన్ని సరిగ్గా తినటంలోనూ ఓ పద్ధతిని, మర్యాదని పాటిస్తే ఆరోగ్యానికి పూచీ లభిస్తుంది.

ఎంత తింటున్నామనే కంటే ఏం తింటున్నామనేది ముఖ్యం. ఇది నిపుణులు మనకు చేస్తున్న సూచన కాదు. హెచ్చరిక! కొంతమంది జీవించటానికి తింటే, తినటం కోసమే జీవించే వాళ్లు ఉన్నారు. కొంతమంది ఏది తిన్నా బాగా ఇష్టంగా తింటారు. దాంతో అది వారికి బాగా వంటపడుతుంది. రకరకాల హొటళ్లు, రెస్టారెంట్‌లతో మార్కెట్లో కొత్త కొత్త రుచులు ప్రవేశిస్తున్నాయి. ఇందులో ఆరోగ్యానికి మేలుచేసే వాటికంటే రకరకాల మసాలాలతో కూడి ఆరోగ్యానికి చేటు చేసేవే ఎక్కువ. ఈ మధ్య కాలంలో యూట్యూబర్లు రకరకాల ఆహార పదార్థాలపై విశ్లేషణలు చేస్తూ ప్రజల జిహ్వకు సవాలు విసురుతున్నారు.

**చిన్న చిన్న భోజనాలు**

శరీరం సమతుల్యంగా ఉండటానికి అందులో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, మినరల్స్, లవణాలు, విటమిన్లు అనే ఐదు భాగాలు సరైన మొత్తంలో ఉండాలి. ఒక వ్యక్తి ఎంత ఆహారం తీసుకోవాలనేది ఆ వ్యక్తి బరువు, ఎత్తు, జెండర్, అతను చేసే పనిపైన ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ చేసేవాళ్లు కొంచెం అధికంగా ఆహారం తీసుకుంటారు. సాధారణమైన అంచనాల ప్రకారం రోజూ పురుషులు 2,500 క్యాలరీలు, స్త్రీలు 2,000 క్యాలరీలు, పిల్లలు 1200 నుంచి 1400 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. ఒకేసారి భారీగా తినటం కంటే చిన్న చిన్న భోజనాలు రోజులో ఎక్కువసార్లు తినటం వల్ల శరీరంలో కొవ్వు పెరగకుండా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య ఆరుగంటల విరామం ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయటం వల్ల ఆహారం జీర్ణం కావటానికి తగినంత సమయం దొరుకుతుంది.

**సంప్రదాయ విధానాలు**

గతంలో ఆహారం తినటానికి అరటి ఆకులను, తామర ఆకులను, మోదుగు ఆకులను వాడేవాళ్లు. ఈ ఆకుల్లో తినటం వల్ల అవి పరోక్షంగా లాలాజాలాన్ని ఉత్పత్తి చేసేవి. ఫలితంగా జీర్ణక్రియ వృద్ధి అయ్యేది. అలాగే ఇప్పటి మాదిరిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని భోజనం చేయటం ఉండేది కాదు. అందరూ హాయిగా నేల మీద కూర్చుని భోజనం చేసేవాళ్లు. దీనివల్ల పొట్టలో మూడింట రెండు వంతుల భాగం వంగుతుంది. ఫలితంగా మన ఉదరం నాలుగు లీటర్ల నీటిని తనలో ఇముడ్చుకోగలుగుతుంది. ఉష్ణగతికశాస్త్రం.. అంటే లా ఆఫ్ థెర్మోడైనమిక్స్ ఇక్కడ పనిచేస్తుంది. అది అద్భుతాలను చేస్తుంది. దానివల్ల కొవ్వు దూరమవుతుంది. ఊబకాయం తగ్గుతుంది. కాబట్టి, పద్మాసనం వేసుకుని భోజనం చేయాలి.

**ఏడు తెల్లటి పదార్థాలకు దూరం**

రకరకాల కాయగూరలతో ఆహారాన్ని రంగుల మయంగా చేసుకోవాలి. అన్నట్టు ఏడు రకాలైన తెల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనం దూరం పెట్టాల్సిన ఆ ఏడు తెల్లటి పదార్థాలు ఏవంటే.. చక్కెర, ఉప్పు, పాస్తా, మైదా, చక్కెరలు జోడించిన పాల పదార్థాలు, బాగా మరపట్టిన బియ్యం, ఆలుగడ్డ చిప్స్. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, ఇతర సెలెబ్రిటీలు ఎక్కువ కార్బొహైడ్రేట్లు కలిగిన పాలిష్డ్ బియ్యానికి దూరంగా ఉంటారు. ఉదాహరణకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎక్కువగా కూరగాయలు, కినోవా, పాలకూర ఉన్న ఆహారం తింటాడు. ఉడికించి, ఆవిరిలో వండిన మిరియాలపొడి, ఉప్పు, నిమ్మరసంతో కూడిన ఆహారం ఎక్కువగా తింటాడు.

మొలకలు మంచివేనా?

గోధుమలు, మక్కజొన్న, రాగి, ఇతర రకాల పప్పులు, తృణధాన్యాలు, బార్లీ, పెసర, శనగ, పల్లీ, బటానీ, సోయాబీన్ వంటి వాటిని మొలకలుగా ఉపయోగించుకోవచ్చు. ఆల్ఫాల్ఫాను మొలకలన్నిటిలో రారాజుగా చెప్పుకోవచ్చు. ఇందులో అత్యధికస్థాయిలో ఖనిజాలు, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. మొలకలు తయారు చేసుకోవడం చాలా సులువైన ప్రక్రియ. మనం ఎంచుకున్న గింజలను శుభ్రమైన నీరున్న పాత్రలో నానబెట్టాలి. తగినంత గాలి పోయే విధంగా ఏర్పాటుచేసి మూతపెట్టాలి. దాదాపు 8 నుంచి 12 గంటల తర్వాత, నీటిని మొత్తం తొలగించాలి. అంతే మొలకలు సిద్ధం. పోషక విలువలు యథాతథంగా అందాలంటే మొలకలను పచ్చిగానే తీసుకోవాలి.

**రోజుల్లో కిలోలు కరుగుతాయా?**

పదిహేను రోజుల్లో 2 నుంచి 5 కిలోల బరువు తగ్గే చిట్కా ఉంది. 'ఇది శాస్త్రీయమా? ఆయుర్వేదం లేదా అలోపతి వైద్యవిధానాలు సిఫారసు చేశాయా?' అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే, దీని వెనక ప్రాచీన భారతీయ సంప్రదాయ రుజువులు ఉన్నాయి. కొన్ని తరాల వారు దాన్ని ఆచరించి మంచి ఫలితాలను అందుకున్నారు. అవసరమైన వాళ్లు ప్రయత్నించి చూడొచ్చు. ప్రకృతి మనకు 32 దంతాల అమరికను ఊరకే ఇవ్వలేదు. కానీ, మనం దాని ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాం. జంతువులా ఆహారాన్ని గబుక్కున మింగేస్తున్నాం. దానివల్ల అది అరగటానికి ఎక్కువ శక్తిని వెచ్చిస్తున్నాం. జంతువులకు నెమరువేసుకునే వెసులుబాటు ఉంది. మనుషులకు ఆ సౌలభ్యం లేదు. కానీ ఆహారాన్ని బాగా నమిలి తింటే అది బరువు తగ్గటానికి ఉపకరించే ప్రక్రియగా మారుతుంది. మీరు నోట్లో పెట్టుకునే ప్రతి ముద్దనూ దవడలకు రెండు వైపులకీ తీసికెళ్లి 32 సార్లు నమలాలి. ఆ తర్వాతే ఆహారాన్ని ఒక్క గుటకలో మింగేయాలి

**ఊబకాయం తగ్గించుకోవచ్చా?**

మనం తినే ఆహారంపైన పరిమితి విధించుకునే సందర్భంలో మన మనసు దానికి అంగీకరించదు. అయితే, మన బుద్ధి పూర్తిగా సహకరించకపోతే మనం పనీ చేయలేం. అందుకే చాలామంది బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతారు. కొన్ని సందర్భాల్లో మునుపటి కంటే ఎక్కువ కొవ్వు వాళ్లలో చేరుతుంది. అందుకే మనస్ఫూర్తిగా ఆహార నియంత్రణ పాటించటానికి సిద్ధం కావాలి. డైటింగ్ చేస్తున్న సమయంలో మనసులో ఆయా ఆహారపదార్థాల గురించిన చింతనను పక్కన పెట్టాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తించాలి.

**ఎలాంటివి తినాలి?**

గతంలో అతిథులను ఇంటికి ఆహ్వానించినప్పుడు వారికి షడ్రసోపేతమైన విందు ఇచ్చామని చెప్పుకొనేవారు. అంటే, షడ్రుచులతో కూడిన భోజనం వారికి అందించారని దీని అర్థం. అసలు షడ్రుచులు అంటే ఏమిటి? తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటువు), చేదు (తిక్తం), వగరు (కషాయం). తరతరాలుగా ఆయుర్వేద నిపుణులు పోషకవిలువలను కాపాడుకునేలా ఆహారపదార్థాలను స్వీకరించాలని, జీర్ణప్రక్రియని ఉత్తేజపరిచేలా శిక్షణ ఇవ్వాలని చెబుతూ వస్తున్నారు. అందుకు వారంలో కనీసం ఒక రోజైనా మీ భోజనంలో ఈ ఆరు రుచులు ఉండేలా చూసుకోవాలి.

ఈ ఆరు రుచులు అదనంగా ఉండే వాత, కఫ, పిత్తాలను తొలగించటానికి పరిష్కారం చూపుతాయి. ప్రతి మనిషి శరీరం వాత, కఫ, పిత్తాల సమాహారం. కాబట్టి, మీ శరీర తత్త్వానికి అనుగుణంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి.

**32 సార్లు నమిలితే**

దవడలు రెండు వైపులా ఆహారాన్ని నములుతున్నప్పుడు, ఎడమ భాగం మెదడులో కుడివైపుని, కుడి భాగం మెదడులో ఎడమవైపుని చైతన్యపరుస్తాయి. అంటే.. మెదడు రెండు వైపులా చైతన్యానికి గురవుతుంది. మరే సందర్భంలోనూ ఇది సాధ్యం కాదు. 32 సార్లు నమలకుండా ఏ ఒక్క చిన్న భాగం లోపలకు వెళ్లకూడదన్న విధానం వల్ల మొత్తం ఆహారం అంతా గుజ్జు మాదిరిగా తయారవుతుంది. దానికి లాలాజలం కూడా జత కూడుతుంది. లాలాజలంలో జీర్ణశక్తిని పెంచే 'టయలిన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇలా చేయడం వల్ల మనకు తెలియకుండానే తిన్న ఆహారం 30 శాతానికి వచ్చేస్తుంది. దాంతోపాటు 200 మిల్లీ లీటర్ల లాలాజలంతో కూడి ఆహారం పొట్టలోకి వెళుతుంది. జీర్ణప్రక్రియ తేలికగా, తక్కువ శక్తితో పూర్తవుతుంది. దీనివల్ల మలబద్ధకం అన్న సమస్య ఉత్పన్నం కాదు.

మొబైళ్లు, టీవీలకు దూరంగా%ౄ

%భోజనం చేసే సమయంలో దిక్కులు చూడటం, ఇతరులతో మాట్లాడటం, చదవటం, వినటం లాంటివి చేయకూడదు. వీడియోలు, ఆడియోల ద్వారా వినోదం పొందాలని చూడొద్దు. భోజనం చేయటానికి ముందు మనసును పూర్తిగా దానిపైనే లగ్నం చేయాలి. లక్షలాది మంది తినటానికి తిండి లేక పస్తులు ఉంటున్న పరిస్థితిలో మనకు ఆహారం వండి, వడ్డించిన వ్యక్తులకు కృతజ్ఞత చూపాలి. భారతీయ సంస్కృతి కూడా 'అన్నదాతా సుఖీభవ' అని దీవిస్తుంది. అలాగే తినేటప్పుడు మంచినీళ్లు తాగే అలవాటును పూర్తిగా పక్కన పెట్టాలి. భోజనం అయ్యాక ఓ అరగంట తర్వాత నీరు సేవించండి. అప్పుడే మన శరీరం ఆహారాన్ని వేగంగా శోషించుకుంటుంది.

**ఉపవాసం ప్రయోజనం**

జంక్ ఫుడ్ విపరీతంగా తినడం, వేళాపాళా లేని ఆహారపు అలవాట్లు అనారోగ్య కారకాలు. వారానికి ఓసారి ఉపవాసం ఉండటం మంచిదే.

అప్పుడప్పుడు కడుపును ఖాళీ చేయటానికి మన పెద్దవాళ్లు ఉపవాసాన్ని సిఫారసు చేసేవారు. పాత రోజుల్లో చంటి పిల్లలతో ఆముదం తాగించటం ఇందులో భాగమే. ఉపవాసం పేరుతో భోజనం చేయకుండా ఇష్టమైన ఫలహారాలను దండిగా లాగించటం మంచి పద్ధతి కాదు. ఉపవాసం.. అంటే దైవానికి సమీపంగా ఉండటం. తక్కువ తిని మనసును భగవంతునిపైన లగ్నం చేయటానికి ఇదో మార్గం.

**పండ్లరసాల చికిత్స**

జ్యూస్ థెరపీగా పిలిచే ఈ విధానంలో వారానికి ఓసారి ఆయా వ్యక్తులకు అనుకూలంగా ఉండే విధంగా, ఆహారం స్వీకరించకుండా పొట్టకు పూర్తి విశ్రాంతి ఇవ్వాలి. అది దాని శక్తిని కోల్పోకుండా పండ్లరసాలను అందించాలి. 24 గంటల జ్యూస్ థెరపీలో, నిద్రపోయే సమయాన్ని పక్కన పెట్టి.. ప్రతి రెండు గంటలకోసారి వివిధ రకాల పండ్లరసాలను స్వీకరించాలి. ఎవరికి వారు స్వయంగా దీనిపైన నిర్ణయాలు తీసుకోవటం కాకుండా, వారివారి ఆరోగ్య పరిస్థితి ప్రకారం తగిన వైద్య సలహాలను పొందిన తర్వాతే జ్యూస్ థెరపీ ఆచరించటానికి సిద్ధం కావాలి.

పోషకాల సలాడ్

సంపూర్ణ పోషకాలతో ఉండే సలాడ్‌లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆహార నిపుణుల మాట. ఇందుకు సంబంధించిన వివరాలు మీకు ఆన్‌లైన్‌లో ఎక్కడైనా లభిస్తాయి. సలాడ్ తయారీకి అవసరమైన పదార్థాలు%ౄ% మిరియాలు, పల్లీలు, తురిమిన క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, కరివేపాకు, దానిమ్మ, నిమ్మ, తేనె, ఎండుద్రాక్ష, శొంఠి, పచ్చిమిర్చి, పిస్తాపప్పు, ఖర్జూరం, తురిమిన కొబ్బరి, వాల్‌నట్, బాదం మొదలైనవి. మరో రకం సలాడ్‌కి అవసరమైన పదార్థాలు%ౄ% తాజా కీరదోసకాయ, పెద్ద ఉల్లిపాయ, పల్లీలు, మొలకెత్తిన పెసలు, శొంఠి, కాప్సికం (ఎరుపు/ఆకుపచ్చ), ఆలివ్ ఆయిల్.

తినే ఆహారాన్ని ఔషధంలా భావించాలి. సరైన పోషక విలువలతో కూడిన పదార్థాలను స్వీకరించాలి. అప్పుడే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుస్థితి నుంచి బయట పడతాం. ఆ సత్యాన్ని గ్రహించి ఆహారంలో తగిన మార్పులు చేర్పులు చేసుకోవాలి.

**పెద్దలు చెప్పిన ఆహార సూత్రాలు**

1 సరైన సమయంలో తినాలి. ఎక్కువగా పండ్లు, తాజా కూరగాయలు తీసుకోవాలి. చిరుతిండ్లు వద్దు.

2 ఆకలి వేసినప్పుడే భోజనం చేయాలి. అలాగని తప్పనిసరి తంతుగా ఏదో మొక్కుబడిగా మెక్కకూడదు.

3 ఆహారాన్ని దుర్వినియోగం చేయొద్దు. అవసరమైన మేరకే తినాలి. అదనపు ఆహారాన్ని పొట్టలోకి నెట్టకండి.

4 వారంలో ఒక్క రోజైనా తప్పనిసరిగా ఉపవాసం ఉండాలనే నియమాన్ని ఆచరించాలి.

5 డైటింగ్‌ను పాటించాలని అనుకుంటే పౌష్టికాహార నిపుణుడిని, వైద్యుడిని సంప్రదించాలి.

6 ప్రతిరోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే కాలకృత్యాలు తీర్చుకుని అర లీటరు నీళ్లు, లేదా నిమ్మరసం కలిపిన నీటిని తాగాలి.

7 భోజనం సమయంలో మీ ఆలోచనలన్నీ తినటంపైనే కేంద్రీకరించాలి.

8 రోజూ భోజనం పూర్తయ్యాక కనీసం ఒక పండైనా తినటానికి ప్రయత్నించాలి.

9 పడుకోవటానికి కనీసం రెండు గంటల ముందే భోజనం ముగించాలి.

10 తినే సమయంలో మీ ఒత్తిళ్లను, విచారాలను దూరంగా పెట్టాలి. అవి తిండిపైన ప్రభావం చూపకూడదు.

11 రాత్రి సమయంలో మాంసాహారానికి దూరంగా ఉండాలి.

**మొలకలు చేసే మేలు ఎంత?**

శక్తి తగ్గుదల 5 %
కార్బొహైడ్రేట్ల తగ్గుదల 5 %
ప్రొటీన్ల పెరుగుదల 30 %
క్యాల్షియం పెరుగుదల 35%
పొటాషియం పెరుగుదల 80 %
సోడియం పెరుగుదల 700%
ఐరన్ పెరుగుదల 40%
ఫాస్ఫరస్ పెరుగుదల 55 %
విటమిన్-ఎ పెరుగుదల 300 %
థయమిన్ (విటమిన్-బి1) పెరుగుదల 200 %
రిబోఫ్లోవిన్ (విటమిన్- బి2) పెరుగుదల 500 %
నియాసిన్ (విటమిన్ -బి3) పెరుగుదల 250 %
ఎస్కార్బిక్ యాసిడ్ (విటమిన్- సి) పెరుగుదల చాలా ఎక్కువ

**ఊబకాయం- శాకాహారం**

ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులైన పైథాగరస్, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, లియానార్డో డా విన్సీ, ఐజాక్ న్యూటన్, వోల్టేర్, హెన్రీ డేవిడ్ థోరో, జార్జి బెర్నార్డ్ షా, బెంజమిన్ ఫ్రాంక్లిన్, థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఆల్బర్ట్ స్ర్వైట్జర్, మహాత్మాగాంధీ వీళ్లందరిలో ఉమ్మడిగా కనిపించే లక్షణం ఒకటి ఉంది. వాళ్లంతా శాకాహారులు. వాళ్లందరినీ ప్రపంచం ఆదర్శవ్యక్తులుగా కొలుస్తుంది. ఊబకాయం తగ్గాలనుకునే వారు శాకాహారం తినడం వల్ల కొంతమేరకు ప్రయోజనం పొందుతారు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# కామగ్రీవుని విద్యలు

మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.

అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపరానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది. 'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది. తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.
పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..
"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.
అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.
.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను. అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను. అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.
అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను. ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.
దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు. నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.
నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..
అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..
"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.
కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.
పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.
"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.
అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు. కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.
ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు. ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.
అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు. "తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.
"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.
కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు. ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి.. 'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్



చెన్నాల్రామలింగంను కిష్ణదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్వోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువలే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.

## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే

# 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.
ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుడు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను. ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్లు కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!

"ఇప్పుడు వరి కోతలయితున్నయ్! అంుు నాక జీత గాళ్లకు జీతాలిచ్చి, కొన్ని ఒడ్లు బియ్యం పట్టిచ్చి, కడుమవి అమ్మినాక పైసలొస్తె అట్లనే పోదువు తింుుు!" అన్నడు. మధ్యలో పీల్వాయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.



ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది. అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెడ్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది. వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జాన్తా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మీ టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.
ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.

## ఎడిటోరియల్

# కేదార్‌నాథ్‌' నిర్మాతలు కోయరాజులే!

భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేదార్‌నాథ్ ఆలయం ఉత్తరాఖండ్ రుద్రప్రయాగ్ జిల్లాలో ఉంది. పూర్వం ఈ ఆలయాన్ని పాండవులు నిర్మించారు. 8వ శతబ్దంలో ఆది శంకరాచార్యులు పునర్నిర్మించినట్టు పేర్కొంటున్నారు. సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ అండ్ ఇండీజినస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (తెలంగాణ)నుండి బుగ్గ కోటేశ్వర్ రావు, కాక నవ్య బృందం తమకు లభించిన తాళపత్రాల ఆధారంగా 2024 అక్టోబర్ నెలలో ఆలయ పూర్వమూలాలపై పరిశోధన చేయడం జరిగింది. కోయ గిరిజన సమాజంలో 3 నుండి 7 గొట్టుల సంబంధ బాంధవ్యాలుంటాయి. మూడోగట్టు వంశంలోని బంగారుకొండ కాటూరయ్య ముఖ్యమైన వ్యక్తి. అతని వంశమే ఈరోజు మూడవ గొట్టు కుటుంబంగా నిలబడింది. కోయ రాజులు 8వ శతాబ్ద కాలంలో రాసిన పూర్వ తాళపత్రాలు ద్వారా ఆలయ విశిష్టత గురించి తమ పరిశోధన ప్రారంభించారు. తాళపత్రాల ఆధారంగా (%దీుుంవప జుుశ్రీఎ శ్రీముజవం%) 17 మంది గల వారి పరిశోధన బృందం ప్రయాణం హరిద్వార్ నుండి గౌరీ కుండ్‌కి సాగింది. గౌరీ కుండ్ నుండి కేదార్‌నాథ్‌కి 22 కిలోమీటర్లు దూరాన్ని హిమాలయాలలో మైనస్ 14 నుండి 5 డిగ్రీల చలిలో, అదీ రాత్రి సమయంలో దట్టమైన అడవి కొండల్లో శశిమందాకిని నది ఒడ్డునుండి కాలి నడకన తెల్లవారి 9 గంటలకు చేరుకుంది. ఈ మందాకిని 6వ గొట్టు బెరంబోయిన రాజుకు ఇష్టమైన చెల్లెలు. కాబట్టి ఈ నదికి ఆ పేరు వచ్చింది. పూజలు చేసే సందర్భంలో మందాకిని ఈ నది నుండే నీటిని కుండలో తెచ్చి శివుడికి అభిషేకం చేసిందట! కాబట్టి ఆ నదికి ఆమె పేరుతోనే స్థిరపడింది. అంటే దేశంలో నదులకు, కొండలకు పేర్లు పెట్టింది ఆదివాసీలే అనేది సుస్పష్టం.ఎటు చూసినా ఎత్తైన కొండలు, పేరుకుపోయిన మంచు ఉన్నప్పటికీ దృఢమైన స్వెటర్లతో పరిశోధక బృందం సాహసం చేసింది. పరిశోధన కేంద్రం సేకరించిన తాళపత్రాలను పరిశీలించగా.. కేదార్‌నాథ్ ఆలయం కోయరాజులు నిర్మించినట్టు ఇక్కడున్న మూడవ గొట్టు వారు రాజ్యాలు పాలించినట్టు ఉంది. దానిని నిర్ధారించడమే కోయ పరిశోధకుల లక్ష్యం. ఇక్కడ సూర్యుడు ఉదయించే సమయంలో సూర్యకిరణాలు హిమాలయ కొండలపై పడుతుంది. ఆలయం చూస్తే బంగారం రంగులో త్రిభుజాకారంలో కనిపిస్తుంది. అందుకే 3వ గొట్టు రాజు రాజ్యం కూడా బంగారుకొండ రూపంలోఉంది. కాబట్టి బంగారుకొండ కాటూరయ్య అనే పేరు వచ్చింది. 'సూర్యోదయం వేళ ఆ కొండపై బంగారం రంగులో కొండ కన్పించడం ప్రత్యక్షంగా చూశాం.ఒక పక్క మంచు పైన కూడా బంగారం రంగు కన్పించడంతో కోయల మూలం నిర్ధారణ చేసాం' అని పేర్కొంటున్నారు పరిశోధకులు. ఈ గుడి మూడవ గొట్టు వారిది. దీని నిర్ధారణ కోసం గుడిలో పరిశీలించగా.. శివలింగం ఎద్దు మూపురం ఆకారంలో ఉంది. దానిపై కూడా స్పష్టంగా లిపి ఉంది. ఈ గుడి 3వ గొట్టు వారి రాజ్యపాలనలో కట్టించింది. తన తండ్రి కాటురుడికి గుర్తుగా రెండవ కొడుకు పిడగరాజు మూగలముయ్య భార్య కట్టించారు. బేరంబోయిన రాజు భార్య వరాందేవి (కట్టుపిడియ). ఈమెని కూడా ఇక్కడ పూజిస్తున్నారు. ఎందుకంటే, మూడవ గొట్టుకి మొదటి బిడ్డను ఇచ్చివారు కాబట్టి 6వ గొట్టు వారి బొట్టు నెలవంక అయింది. అందుకనే వరాందేవి ఉన్న దగ్గర నెలవంక కన్పిస్తోంది.గుడిలో ఎక్కడ చూసినా కోయ పూర్వ లిపి ఉంది. గుడిపైన చూసినప్పుడు ఐదవ గొట్టుని తెలియజేసే గొబ్బేను పోలిన 5 గుర్తులు, అంటే బండాని గోత్రం బొట్టు త్రిశూలం ఉంది. అంటే అయిదవ గొట్టు వారి బొట్టు త్రిశూలం ఆకారం. ఈ గుడిలో సమ్మక్క తల్లి కూడా పూజలు అందుకుంటోంది. గుడి నిర్మాణం చూసినప్పుడు మూడవ గొట్టు వారి గుర్తులతో నిర్మించబడి ఉంది. గుడి నిర్మాణంలో పేర్చిన రాయి- భిమ్ శిల 3 వరుసలుగా ఉంది. గుడి కూడా రాజ్యం గుర్తు త్రిభుజాకారంలో ఉంటుంది. అన్నిటికంటే ముఖ్యంగా కోయ గోండు రాజ్య సంకేతంగా పేర్కొనే ఏనుగుపై సింహం కూడా అమర్చి ఉంది. అంటే ఇది కోయ రాజులు ఏర్పాటు చేసింది అని చెప్పవచ్చు. దానిపైన ఇంకొక చిన్న గుడి ఉంది.ఆ గుడిలో తుల్ మూతి, నాగులమ్మ, కాలబైరవుడు, వరాందేవి ప్రతిమలు ఉన్నాయి. పర్వతాల మీద కూడా లిపి ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొత్తంగా తాళపత్రాలలో ఉన్నవన్నీ యథాతథంగా కన్పించినట్లు పరిశోధకులు చెబుతున్నారు. అదే విధంగా ఇక్కడ చిత్ర లిపి రూపంలో ఆరవ గట్టు వంశం బెరంబోయిన రాజు వరాందేవి కొడుకులు పెదరాము(కొమరం), చినరాము (మొసం), ఈదెల్ పురల్ (సోలం), మైసయ్యా (ఎట్టి), దారెల్ రాజ్ (కారం), బంగారు పాపల్(పోడెం) స్పష్టంగా ఉన్నాయి. ఈ విధంగా కేదార్‌నాథ్ మూడవ గొట్టు వారి సొంతం అని తెలుస్తోంది. ఇక్కడ ఉన్న ఆదివాసీలు కోయతెగ వారే. కోటియ, బుక్ష జన్సరిస్, రాజిస్, తారస్, రంగ్ కాస్‌గా వంటి పేర్లతో ఉన్నారు. కోయ తెగకు, కోయ భాష పుట్టుకకు మూలం ఉత్తరాంచల్ అని చెప్పవచ్చు. ఆదివాసీలు అనాగరికులు కారు. నవీన నాగరికతకు నిర్మాతలు అని చెప్పడానికి.. ఈ దేశ భూభాగాన్ని 18 దిక్కులుగా విభజన చేసి పకృతి ఆధారంగా పరిపాలన నడిపారు.

# బొలీవియా ఎన్నికలు - ఇరవై ఏళ్ల సోషలిస్టు ప్రయోగానికి ప్రమాదం




2006లో ఎవో మొరేల్స్, ఆయన నాయకత్వంలోని మూవ్‌మెంట్ టువార్డ్స్ సోషలిజం (ఎం.ఎ.ఎస్) అధికారంలోకి వచ్చింది. అధ్యక్ష పదవికి మూలవాసీయుడొకరు ఎన్నిక కావడం అదే మొదటిసారి. అప్పటి వరకు అమెరికా, యూరప్ దేశాల నుంచి దిగుమతి అయిన తొత్తులే నిరంకుశంగా దేశాన్నేలారు. మొరేల్స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతన రాజ్యాంగాన్ని రూపొందించి బొలీవియాను విభిన్న జాతులతో కూడిన బహుళత్వ దేశంగా ప్రకటించింది. అణగారిన వర్గాలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చింది. మాతా శిశు సంరక్షణ, వృద్ధులకు సామాజిక భద్రత, భూ సంస్కరణలు వంటి పలు ప్రజానుకూల విధానాలు చేపట్టింది. ఆదాయం పెంపు కోసం చమురు, గ్యాస్ ఉత్పత్తిని జాతీయం చేసింది. బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతి చేయడం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించే యత్నం చేసింది. 2018లో 'సెంటర్ ఫర్ ఎకనమిక్, పొలిటికల్ రిసెర్చ్' రిపోర్టు బొలీవియాను అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేర్కొంది. గత అయిదేళ్లలో పేదరికం 42 శాతం వరకు, అత్యంత దారిద్ర్యం 60 శాతం మేర తగ్గిందని, విదేశీ మారక ద్రవ్య నిల్వలు కూడా పెరిగాయని తెలిపింది.2019లో అమెరికా ప్రేరేపిత సైనిక కుట్రకు మొరేల్స్ పదవీచ్యుతుడై, అర్జెంటీనాకు ప్రవాసం వెళ్లాడు. ఆ తరువాత జరిగిన కొన్ని పరిణామాలు బొలీవియాను సంక్షోభంలోకి నెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్, గ్యాస్ ధరలు పడిపోవడం, చమురు నిక్షేపాలు క్షీణించడం, బొలీవియన్లు గ్యాసోలిన్, డీజిల్ కొరత, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో అనేక ఇబ్బందులు పడ్డారు. సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం అప్పులపై ఎక్కువగా ఆధార పడింది. విదేశీ మారక నిల్వలు కూడా తరిగిపోయాయి.ఈ నేపథ్యంలో దేశాధ్యక్ష పదవికి ఈ నెల 17న జరిగిన ఎన్నికల్లో విజయానికి అవసరమైన 50 శాతానికి పైగా ఓట్లు, లేదా 40 శాతం ఓట్లతో తన సమీప ప్రత్యర్థిపై 10 శాతానికి తగ్గకుండా ఓట్ల ఆధిక్యత సాధించాలన్న మార్క్‌ను ఎవరూ చేరుకోలేకపోవడంతో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఇద్దరు అభ్యర్థుల మధ్య అక్టోబరు 19న తుది సమరం జరగనుంది. మొదటి రౌండ్ ఎన్నికల్లో 95 శాతం ఓట్లు లెక్కించేసరికి మధ్యేవాద క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి 57 ఏళ్ల రొడ్రిగో పాజ్ పెరీరా 32.1 శాతం ఓట్లతో అగ్ర స్థానంలో నిలవగా, మితవాద నేషనలిస్ట్ డెమొక్రటిక్ యాక్షన్ (ఎ.డి.ఎన్) పార్టీకి చెందిన 65 ఏళ్ల జోర్గె టుటో కిరోగా 26.8 శాతం ఓట్లతో రెండవ స్థానంలో నిలిచాడు. వీరిరువురూ ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించారు. మొదటి రౌండ్ తరువాత నిష్క్రమించిన వారిలో వ్యాపార దిగ్గజం, మధ్యేవాద పార్టీకి చెందిన 66 ఏళ్ల శామ్యూల్ డొరియా మొదీనా (20 శాతం ఓట్లు), మూవ్‌మెంట్ టువార్డ్స్ సోషలిజం (ఎం.ఎ.ఎస్) పార్టీ నుంచి తప్పుకుని ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగిన 36 ఏళ్ల రొడ్రిగ్జ్ (8.1 శాతం), ఎం.ఎ.ఎస్ తరపున పోటీ చేసిన 36 ఏళ్ల ఎడ్వర్డో డెలి కాస్టిలో (3.1 శాతం) ఉన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల్లో మూడు శాతం ఓట్లు సాధించడంలో విఫలమైన పార్టీ చట్టపరమైన గుర్తింపును ఆటోమేటిక్‌గా కోల్పోతుంది. గతసారి ఎన్నికల్లో విజయభేరి మోగించిన ఎం.ఎ.ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో గుర్తింపు రద్దు వేటు నుంచి తృటిలో తప్పించుకుంది. ఎన్నికల సంఘం తిరస్కరించినప్పటికీ అధ్యక్ష ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలని చివరి దాకా యత్నించి విఫలమైన మాజీ అధ్యక్షుడు ఎవో మొరేల్స్ తన అనుచరులకు నోటా తరహాలో బారుకాట్ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏ అభ్యర్థి మాకు నచ్చలేదని చెప్పే ఈ బారుకాట్ ఓట్లు 19.9 శాతం దాకా ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికలు రెండో రౌండ్‌కు వెళ్లడం గత ఇరవై ఏళ్లలో ఇదే మొదటిసారి. గతంలో మొరేల్స్, ఆర్సె లు మొదటి రౌండ్‌లోనే 50 శాతానికి పైగా ఓట్లు సాధించారు. గతసారి 55 శాతం మెజార్టీతో విజయం సాధించిన ఆర్సె ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఆయన స్థానంలో కాస్టిలోను ఎం.ఎ.ఎస్ పార్టీ బరిలోకి దింపి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.మొదటి స్థానంలో నిలిచిన రొడ్రిగో పాజ్ పెరీరా విషయానికొస్తే ఎన్నికల ముందు రేటింగ్స్‌లో 3 శాతం ఓట్లతో అట్టడుగున ఉన్న ఆయన ఇప్పుడు 32 శాతం ఓట్లు సాధించి అగ్ర స్థానంలో నిలవడం ఆశ్చర్యం కలిగించింది.

పెరీరా తరిజా సిటీ మేయర్‌గా, తరిజా డిపార్టుమెంట్ సెనెటర్‌గా వ్యవహరించాడు. అమెరికాలో చదివాడు. నయా ఉదారవాద విధానాలకు గట్టి సమర్థకుడు. ఆయన తండ్రి జేమ్ పాజ్ జమోరా బొలీవియా రివల్యూషనరీ లెఫ్ట్ మూవ్‌మెంట్‌కు చెందిన ప్రముఖ నాయకుడు, 1989–1993 మధ్య దేశ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.రెండో స్థానంలో నిలిచిన ఉపాధ్యక్షుడు జోర్గె ట్యుటో కిరోగా 2001లో అప్పటి నియంత బాజ్నర్ మరణానంతరం స్వల్ప కాలం పాటు దేశ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించాడు. టెక్సాస్‌లో యుజి, డిగ్రీ చదివిన ఈయన లిబ్రే అలయెన్స్ తరపున అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగాడు.బొలీవియాలో సోషలిస్టు మూవ్‌మెంట్ (ఎం.ఎ.ఎస్) ఉత్థాన పతనాలకు అమెరికా కుట్రలు వంటి బాహ్య కారణాలతో బాటు ఎవో మొరేల్స్ తప్పిదాలు కూడా ఒక కారణమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. 2019 సైనిక కుట్ర తరువాత ప్రవాసం వెళ్లిన ఆయన 2020 ఎన్నికల్లో ఎం.ఎ.ఎస్ విజయం తరువాత స్వదేశానికి తిరిగి వచ్చాడు. కొద్ది కాలానికే ఆర్సె నాయకత్వంలోని ఎం.ఎ.ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాడు. రాజ్యాంగ రిఫరెండమ్, ఎలక్టొరల్ కౌన్సిల్, చివరికి సొంత పార్టీ నుంచి వ్యతిరేకత వచ్చినా లెక్కచే%య%లేదు. 'ఎవో పీపుల్స్' అనే కొత్త పార్టీ పెట్టి తనకు తాను అధ్యక్ష అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. ఎన్నికల్లో పోటీకి అనుమతించకపోవడంతో నోటా తరహా బారుకాట్ ఓటుకు పిలుపునిచ్చాడు. దీంతో స్థానిక తెగల్లో ఎం.ఎ.ఎస్ పార్టీ పలుకుబడి గణనీయంగా పడిపోయింది.

ఈ ఎన్నికల్లో ధనబలం చాలా పెద్ద పాత్ర పోషించిందని, దీనితోపాటు అమెరికా జోక్యం కూడా పెరిగిందని పెఫియా రాండా పింటో అనే విశ్లేషకుడు పేర్కొన్నాడు. బొలీవియా కుబేరుడు మార్సెలో క్లారే నిర్వహించిన పాత్రే ఇందుకు ఒక చక్కటి ఉదాహరణ అన్నాడు. క్లారే కమ్యూనికేషన్ కమాండ్ సెంటర్, ఫైనాన్స్, స్పోర్ట్స్ వ్యాపారంలో దిట్ట. ఆండ్రోనికా రొడ్రిగ్జ్‌ను పావుగా చేసుకుని క్లారే పెద్ద నాటకమే ఆడాడు. చాలామంది రొడ్రిగ్జ్‌ను మొరెల్స్ రాజకీయ అనుయాయుడుగా భావించారు. క్లారే గత జనవరి 29న సోషల్ మీడియాను వేదికగా చేసుకుని రొడ్రిగ్జ్‌ను ఎం.ఎ.ఎస్ పార్టీ పునరుద్ధారకుడిగా, డెమొక్రటిక్ లెఫ్ట్ లీడర్‌గా చూపే ప్రయత్నం చేశాడు. ఫిబ్రవరి 3న డబ్బులిచ్చి చేయించిన ఒపీనియన్ పోల్స్‌లో రొడ్రిగ్జ్‌కు అందరికంటే మిన్నగా విజయావకాశాలు ఉన్నాయని చెప్పాడు. మార్చి 31న నిర్వహించిన మరో ఒపీనియన్ పోల్స్‌లో రొడ్రిగ్జ్‌కు ప్రజాదరణ 25 శాతం నుండి 41శాతం దాకా పెరిగినట్లు చూపాడు. లూయిజ్ ఆర్సె ప్రభుత్వాన్ని, ఎవో మొరేల్స్‌ను ధిక్కరించి రొడ్రిగ్జ్ ముందుకొచ్చినప్పుడు క్లారే ఆయన్ను ఆకాశానికెత్తేశాడు. మే3న రొడ్రిగ్జ్ స్వతంత్ర అభ్యర్థిగా ప్రకటించుకున్నపుడు క్లారే సోషల్ మీడియా వేదిక నుండి హర్షం వ్యక్తం చేశాడు. రొడ్రిగ్జ్‌తో తనకు మూడేళ్లుగా అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నాడు. రొడ్రిగ్జ్ ప్రతిపక్ష విధ్వంసకుడిగా గాక అవినీతిపరులు, అసమర్థ నాయకులపై తిరగబడిన గొప్ప రాజకీయ నాయకుడిగా ఆయన్ను పొగిడాడు. జులై 24 నాటికి లెఫ్ట్ పూర్తిగా ముక్కలు ముక్కలుగా చీలిపోవడం స్పష్టం కావడంతో క్లారే ప్లేట్ ఫిరాయించాడు. తన ఫేస్‌బుక్‌లో రొడ్రిగ్జ్‌ను ఆర్సే, మొరేల్స్ మనిషిగా చిత్రీకరించాడు. జులై 30 నాటి అప్రూవల్ రేటింగ్‌లో రొడ్రిగ్జ్‌కు 6.1 శాతం మాత్రమే ఉన్నట్లు చూపాడు. పెట్టుబడులు రాకుండా భయపెట్టే శాపగ్రస్త సోషలిస్టుగా ఆయన్ను చిత్రీకరించాడు. క్లారే యత్నాలు నూతన ఎలక్టోరల్ లెఫ్ట్ కోసం కాదు, అతని అసలు లక్ష్యం లెఫ్ట్‌ను నాశనం చేయడమేనని పింటో విశ్లేషించాడు.మొరేల్స్ ఇప్పుడు రంగం నుంచి అదృశ్యం కావడం, లెఫ్ట్ ముక్కలు ముక్కలై ఉండటంతో లాటిన్ అమెరికాలో స్థానికులు ఆత్మగౌరవం, న్యాయం కోసం మళ్లీ పోరుబాట పట్టక తప్పని పరిస్థితి ఏర్పడింది. పశ్చిమ దేశాలనుండి దిగిన తమ సహచరులకు ఇక్కడి చరిత్ర, సంస్కృతులు ఏం అర్థమవుతాయని బొలీవియన్లు ఆందోళన చెందుతున్నారు. ప్రజల కనీస అవసరాలను పట్టించుకోకుండా వారిని అడుక్కునే స్థితికి నెట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ దేశ శ్రమ సంపదను, వనరులను కొల్లగొట్టడం కోసం కాచుకుని చూస్తున్న విదేశీ రాబందులను తరిమి కొట్టేందుకు అంతా ఐక్యంగా నిలిచి పోరాడడం మినహా మరో మార్గం లేదు.

# మళ్లీ అధర్మమేనా?



కర్ణాటక ధర్మస్థలంలో దారుణాలు, మానవ మహిళా కంకాళాల అన్వేషణ దేశంలోనే తీవ్ర సంచలనం కలిగించింది. అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవలసి వచ్చింది. సనాతన ధర్మ పరిరక్షకులుగా ఊరేగేవాళ్లు వూరుకున్నా%రొ% వామపక్షాలు, మహిళా, ప్రజా సంఘాలు ఆందోళన చేశాయి. ఒకటికి రెండు సిట్‌లను నియమించిన ప్రభుత్వం తవ్వకాల పనిలో పడింది. పదకొండు చోట్ల తవ్వితే ఒకచోటనే అస్థిపంజరం బయటపడిందంటూ తర్వాత సన్నాయి నొక్కులు మొదలైనాయి. ఈ దారుణాలను బయటపెట్టిన మాజీ పారిశుధ్య కార్మికుడి ఉద్దేశాలపై కథనాలు మొదలెట్టారు. హిందూ పుణ్యక్షేత్రమైన మంజునాథ ఆలయం ప్రతిష్టను దెబ్బ తీసే కుట్ర అనీ అసలు ఆ ఆలయం జైన ధర్మకర్తల చేతుల్లో వుండటమేమిటని మరో మీమాంస లేవనెత్తారు. పోలీసు స్టేషన్లలో కేసుల మూసివేత నుంచి చుట్టుపక్కల ఇళ్లలో తప్పిపోయిన వారి గురించిన ఫిర్యాదుల వరకూ ఎన్ని వున్నా అక్కడ పెద్దగా ఏమీ దొరకలేదనే కథలు వ్యాప్తిలో పెట్టారు. సిపిఎం వంటివి గట్టిగా ఈ విషయంపై నిజాలు తేల్చాలని పట్టుపడుతున్నా పాలక పార్టీలు మౌన ముద్ర దాల్చాయి. పాలక పార్టీగా వున్న కాంగ్రెస్ కూడా జంకుతోనే అడుగులు వేసింది. బిజెపి, ఆర్.ఎస్.ఎస్ ల హడావుడి చూసి అదీ వెనక్కు తగ్గుతున్నది. ఇక చివరగా ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ వచ్చిన ఫిర్యాదుపైనే సందేహాలు వెలిబుచ్చడంతో ఇది అధికారిక విధానంగా మారింది. తమ పార్టీ రాజ్యసభ ఎం.పి వీరేంద్ర హెగ్గడే ధర్మకర్త గనక బిజెపి ముందునుంచే వెనక్కు లాగుతున్నది. నెమ్మదిగా ఈ దర్యాప్తుకు తవ్వకాలకు స్వస్తి చెబుతారనే సందేహాల మధ్య ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకీయం రాస్తూ మత రాజకీయాల కోసం మారణహోమం ఆరోపణలను వదలిపెట్టవద్దని హెచ్చరించింది. ఈ క్రమంలో మరెన్ని ఘోరాలు ఏ రూపంలో బయటికి వస్తాయో తేల్చడం అవసరమని పేర్కొంది.ఐఎఎస్, ఐపిఎస్ అధికారులుగా వున్నవారు చాలామంది నిబంధనల ప్రకారం పని చేయకుండా అధికారంలో వున్నవారి అడుగులుకు మడుగు లెత్తడం, అక్రమాలకు సహకరించడం రోజూ చూస్తున్నదే. ఎ.పి లోనైతే వైసిపి సర్కారు ఓడి, కూటమి వచ్చాక ఇది రోజువారి చర్చగా వుంటున్నది. గతంలో కీలక బాధ్యతలు నిర్వహించిన అనేక మంది కటకటాల పాలై కేసులు ఎదుర్కొంటున్నారు. అధికార యంత్రాంగాన్ని కూడా రాజకీయ విధేయతలను బట్టి విభజించ చూస్తున్న స్థితి. ఈ నేపథ్యంలో ఓ ఐపిఎస్ అధికారికి సుప్రీంకోర్టు గట్టిగా మొట్టికాయలు వేసింది. మీరు రాజ్యాంగానికి విధేయంగా వుంటారా లేక రాజకీయ బాసులకా అని ప్రశ్నించింది. బీహార్‌లో అశోక్ మిశ్రా స్పెషల్ పోలీస్ విభాగంలో పనిచేస్తున్నారు. కొన్నేళ్ల కిందట ఒక హత్య కేసులో శిక్షననుభవిస్తున్న నిందితులను విడుదల చేయొచ్చని ఆయన సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించడంపై ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. గత ఏడాది ఒక హత్య కేసులో నిందితులను విడుదల చేయాలని హైకోర్టు తీర్పునిచ్చింది. అంతకు ముందు జిల్లాలో అధికారిగా వుండి వారిని జైలుకు పంపిన మిశ్రానే ఇప్పుడు స్పెషల్ బ్రాంచి తరపున ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఆ నిర్ణయం తీసుకుంది. హతుని భార్య దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అమానుల్లా ధర్మాసనం మిశ్రా తీరును తప్పు పట్టింది. మీరే అధికారిగా వుండి పోలీసు దర్యాప్తు జరిపిన దానికి భిన్నంగా ఇప్పుడెలా చెబుతారని ఆక్షేపించింది. లేఖ ద్వారా ఆయన క్షమాపణ చెబితే కుదరదని సముఖానికి రప్పించింది. చివరకు అన్ని విధాల క్షమాపణ చెబుతున్నానని, ఎవరో చెప్పింది వినడం వల్ల సమాచార లోపంతో ఈ పొరబాటు చేశానని ఆ ఎస్.పి మొరపెట్టుకున్నారు. ఈసారికి వదిలేస్తున్నాంగానీ దీన్నించి మీరు నేర్చుకోవలసింది నేర్చుకోండని న్యాయమూర్తులు ఆమె అభ్యర్థన ఆమోదించారు.

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ తరపున సి.పి రాధాకృష్ణన్ పోటీ చేస్తుండగా ఇండియా వేదిక వామపక్షాల నుంచి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రంగంలో వున్నారు. మొదట ఇండియా వేదిక తరపున కూడా తమిళనేత అన్నాదురై వంటి వారిని నిలబెట్టాలని సూచనలు వచ్చినా చివరకు నిలవలేదు. కరుడుగట్టిన ఆర్.ఎస్.ఎస్ వాది సి.పి ని తాము బలపర్చే ప్రసక్తి లేదని డిఎంకె తేల్చి చెప్పడంతో ఈ ఘట్టం ముగిసింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి దక్షిణాది వారే కావడం, న్యాయమూర్తిగా నేపథ్యం పోటీ స్వరూపాన్నే మార్చేశాయి. మానవ హక్కులు, రాజ్యాంగం వంటివి ముందుకొచ్చి నిలిచాయి. అయితే ఇప్పటికీ కొంతమంది కావాలని ఇదేదో తమిళ తంబికి తెలుగు పెద్దకు మధ్య యుద్ధమన్నట్టు చిత్రించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. అయితే వాస్తవానికి తెలుగువారిగా ఆయనను ప్రాంతీయ పార్టీలు తప్పక బలపర్చాలి కదా? కానీ తెలుగుదేశం, జనసేన, ఎన్‌డిఎ భాగస్వాములుగా మొదటే సి.పి ని మోయడం మొదలెట్టాయి. ఇక సుదర్శనరెడ్డి తెలంగాణకు చెందినవారు గనక ఎప్పటికప్పుడు ప్రాంతీయ కార్డు తీసే బిఆర్ఎస్ ఎన్‌డిఎ లో భాగస్వామి కూడా కాదు. అయినా బలపర్చాలి కదా? అంటే సూటిగా చెప్పకుండా మీనమేషాలు లెక్కపెడుతున్నది. చివరకు తటస్థంగా వుండొచ్చని కూడా సంకేతాలు వదులుతున్నది. వైసిపి అధినేత జగన్‌దీ ఇదే పరిస్థితి. కాకపోతే ఆ పార్టీ సూటిగా మద్దతు ప్రకటించేసింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని వారు ఒక వింత వాదన చేస్తుంటారు. ఈ మద్దతుకుగాను కేంద్రం నుంచి రాష్ట్రావసరాలేవీ సాధించుకోలేదని ఒకరినొకరు అనుకునేవారు గానీ ఇప్పుడు ఇద్దరూ పోటీ పడి మోయడానికే సిద్ధమైనారు. మరో వంక చంద్రబాబు, కెసిఆర్, పవన్, జగన్ కూడా సుదర్శన్ రెడ్డికే మద్దతునివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కానీ అది లాంఛనమేనని అందరికీ తెలుసు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ బిజెపితో ఎప్పుడో బ్రహ్మ ముడి బిగించుకున్నాయి కదా?

# ఈ విషయాలు తెలుసుకోకుండానే క్రెడిట్ కార్డ్ వాడుతున్నారా..




క్రెడిట్ కార్డ్ మోసాలు పెరిగిపోతున్నాయి. ప్రతిరోజూ ఈ మోసానికి సంబంధించిన వార్తలు వింటుంటాం. ఇటీవల ఎస్బీఐ కస్టమర్లకు సంబంధించి ఒక పెద్ద మోసం వెలుగులోకి వచ్చింది. ఈ స్కామ్‌తో కస్టమర్లు రూ. 2.6 కోట్లు నష్టపోయారు. కాబట్టి క్రెడిట్ కార్డు వాడేవారు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలి.. %జతీవసఝ ఝుతీస%: ఈ విషయాలు తెలుసుకోకుండానే క్రెడిట్ కార్డ్ వాడుతున్నారా.. ఇబ్బందులను ఏరికోరి తెచ్చుకున్నట్లే..క్రెడిట్ కార్డు మోసాలు ఈ మధ్య కాలంలో అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇటీవల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లను ఓ ముఠా టార్గెట్ చేసి కోట్లు కొల్లగొట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ మోసంలో సుమారు 350 మంది రూ. 2.6 కోట్ల వరకు నష్టపోయారు. ఈ కేసులో ఆరు నెలల తర్వాత పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు. ఇందులో కాల్ సెంటర్ ఉద్యోగులు, ప్రాంతీయ ఏజెంట్లు, సిమ్ కార్డు ప్రొవైడర్లు, క్రిప్టోకరెన్సీ వినియోగదారులు వంటి అనేకమంది ఉన్నారు. ఈ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా, అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డ్ మోసాల నుండి మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవచ్చో కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకుందాం.మీ క్రెడిట్ కార్డ్ ఓటీపీ, సీవీవీ, పిన్ లేదా పాస్‌వర్డ్ వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరికీ చెప్పకండి. బ్యాంక్ అధికారినంటూ మీకు ఎవరైనా మీకు కాల్ చేసినా లేదా మెసేజ్ చేసినా మీ సమాచారాన్ని పంచుకోవడం చాలా ప్రమాదకరం. గుర్తుంచుకోండి, ఏ బ్యాంకూ మీకు కాల్ చేసి ఇలాంటి సమాచారం అడగదు.మీకు బ్యాంక్ నుండి ఏదైనా కాల్ వచ్చి, వారు సమాచారం అడిగితే, ముందుగా వారి గుర్తింపును సరిచూసుకోండి. దీని కోసం మీరు అధికారిక బ్యాంక్ వెబ్‌సైట్ లేదా కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేసి నిర్ధారించుకోవచ్చు. అనుమానాస్పద కాల్‌లను ఎప్పుడూ నమ్మవద్దు.మీ బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై నిరంతరం దృష్టి పెట్టండి. మీ మొబైల్‌లో లావాదేవీ హెచ్చరికలను సెట్ చేసుకోండి. తద్వారా ఏదైనా అనధికార లావాదేవీ జరిగితే మీకు వెంటనే తెలుస్తుంది. ఏదైనా అనుమానాస్పద లావాదేవీ కనిపిస్తే, వెంటనే మీ బ్యాంకుకు, పోలీసులకు తెలియజేయండి.ఙ్బ సంబంధిత లావాదేవీలు చేసేటప్పుడు పబ్లిక్ వైఫైని ఉపయోగించవద్దు. మీ మొబైల్, బ్యాంకింగ్ యాప్‌లను ఎల్లప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండండి. గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆప్‌స్టోర్ నుండి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోండి. వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దు.ఒకవేళ మీరు ఏదైనా మోసం జరిగిందని అనుమానిస్తే, వెంటనే మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయండి. తర్వాత వెంటనే మీ బ్యాంకుకు తెలియజేయండి. పోలీసులకు ఫిర్యాదు చేయండి. మీరు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు. త్వరితగతిన చర్య తీసుకోవడం వలన మీ నష్టాలను తగ్గించుకోవచ్చు.ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు ఆర్థిక మోసాల నుండి మిమ్మల్ని మీరు సులభంగా రక్షించుకోవచ్చు. అవగాహనతో ఉండటమే మోసగాళ్లను ఎదుర్కొనే మొదటి అడుగు.

## వ్యాపారం

# వాహనదారులకు గుడ్‌న్యూస్..




మహారాష్ట్ర ప్రభుత్వం వాహనదారులకు పెద్ద శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్లు, ఈ-బస్సులను టోల్ టాక్స్ ఫ్రీగా చేశారు. అంటే ఎలక్ట్రిక్ వాహనాలు టోల్ టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. మహారాష్ట్ర ప్రభుత్వ టోల్ టాక్స్ మినహాయింపు పథకం ప్రయోజనం అటల్ సేతు, పూణే ఎక్స్‌ప్రెస్‌వే, సమృద్ధి మహామార్గ్‌లలో సైతం అందుబాటులో ఉంటుంది. ఈ నియమం శుక్రవారం(ఆగస్టు 22) నుండి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మహారాష్ట్ర రవాణా కమిషనర్ వివేక్ భీమన్వర్ ఈ సమాచారం ఇచ్చారు.పర్యావరణాన్ని కాపాడే లక్ష్యంలో భాగంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఈ సంచలన నిర్ణయం తీసకుంది. ప్రత్యేక విషయం ఏమిటంటే రెండు రకాల ఎలక్ట్రిక్ ఫోర్ వీలర్లకు వర్తిస్తుంది, అది ప్రైవేట్ వాహనాలు, ప్రభుత్వ వాహనాలకు వర్తిస్తుంది. మహారాష్ట్ర ఎలక్ట్రిక్ వెహికల్ ( పాలసీ కింద ప్రభుత్వం ఏప్రిల్‌లో దీనిని ప్రకటించింది.టోల్ నుండి మినహాయింపు పొందిన వాహనాలలో ప్రైవేట్ ఎలక్ట్రిక్ కార్లు, ప్యాసింజర్ ఫోర్-వీలర్లు, మహారాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ బస్సులు, పట్టణ ప్రజా రవాణా ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయి. అయితే, వస్తువులను తీసుకెళ్లే ఎలక్ట్రిక్ భారీ వాహనాలను మినహాయించారు. ముంబైలో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఇక్కడ 25,277 ఈ-బైక్‌లు, దాదాపు 13,000 ఎలక్ట్రిక్ కార్లు ఉన్నాయి. ముంబైలో మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య ఇప్పుడు 43,000 కంటే ఎక్కువగా ఉంది. ఈ సంఖ్యలో అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయి.అలాగే ప్రతిరోజూ దాదాపు 60,000 వాహనాలు అటల్ సేతు గుండా ప్రయాణిస్తాయి. రాబోయే కాలంలో, ఈ మార్గాన్ని పూణే ఎక్స్‌ప్రెస్‌వేకు అనుసంధానించే పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం, కొన్ని ప్రజా రవాణా బస్సులు కూడా అటల్ సేతులో తిరుగుతున్నాయి. మహారాష్ట్రలోని అన్ని రహదారులపై %జుఎ% కార్లు, బస్సులకు టోల్ ఫ్రీని చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ అన్నారు.కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానం వల్ల ఎక్కువ మంది ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసే అవకాశం ఉందని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇది పెట్రోల్, డీజిల్‌పై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం కూడా కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానం లక్ష్యం. ఎక్స్‌ప్రెస్‌వేలు, సమృద్ధి మహామార్గ్, ఇతర హైవేలలో అనేక ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లను నిర్మిస్తామని ఒక అధికారి తెలిపారు. ముంబైలోని పెట్రోల్ పంపులతో, హైవేలలో ఒప్పందాలు చేసుకుంటున్నారు. అన్ని ఇంధన పంపులు, ఎస్టీ స్టాండ్‌లు, డిపోలలో నాలుగు నుండి ఐదు ఛార్జింగ్ పాయింట్లు ఉండేలా చూసుకోవాలి. ఇది ఎలక్ట్రిక్ వాహనాల డ్రైవర్లకు ఛార్జింగ్ గురించిన ఆందోళన పడాల్సిన పనిలేదని మహారాష్ట్ర రవాణా శాఖ స్పష్టం చేసింది.భవిష్యత్తులో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లలో 30% ఎలక్ట్రిక్ వాహనాలుగా ఉండాలని కొత్త విధానం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు 40%గా నిర్ణయించారు. కార్లు, 30%, ఓలా, ఉబర్ వంటి అగ్రిగేటర్ క్యాబ్‌లకు 50%, ప్రైవేట్ బస్సులకు 15%గా లక్ష్యంగా నిర్ణయించారు.కార్లకు డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది

## క్రీడలు

# రోహిత్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్.. మ్యాచ్‌కి సిద్ధమైన హిట్‌మ్యాన్.. ఎప్పుడంటే?



ఇండియా ఆస్ట్రేలియా జట్ల మధ్య వన్డే సిరీస్ అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానుంది. ఆస్ట్రేలియాలో జరగనున్న ఈ సిరీస్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇండియా %ూ% తరపున ఆడనున్నట్లు సమాచారం. అలాగే, ఈ సిరీస్ తర్వాత హిట్‌మ్యాన్ భారత సీనియర్ జట్టులో చేరనున్నాడు.×అఎఖు జం ాబర్‌తీఖశ్రీఖు%: భారత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ ఇండియా %ూ% తరపున ఆడే అవకాశం ఉంది. రెవ్‌స్పోర్ట్స్ నివేదిక ప్రకారం, ఆస్ట్రేలియా పర్యటనకు సన్నాహాల్లో భాగంగా సెప్టెంబర్-అక్టోబర్‌లో జరగనున్న ఇండియా %ూ% వర్సెస్ ఆస్ట్రేలియా %ూ% మధ్య జరిగే వన్డే ఎందుకంటే, భారత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఏ అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు . ఐపీఎల్ తర్వాత అతను ఏ మ్యాచ్‌లోనూ కనిపించలేదు.జరిగే ఆసియా కప్ తర్వాత, టీం ఇండియా ఆస్ట్రేలియాతో ఏకైక సిరీస్‌కు వెళుతుంది. దానికి ముందు రోహిత్ శర్మ ఒక పోటీ మ్యాచ్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. దీని ప్రకారం, సెప్టెంబర్-అక్టోబర్ మధ్య జరిగే సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఇండియా జట్టులో చేరాలని నిర్ణయించుకున్నాడు.

# 3 దేశాలు, 54 మ్యాచ్‌లు.. 2027 వన్డే ప్రపంచ కప్ వేదికలు ఖరారు.. ఎప్పుడు, ఎక్కడంటే?



ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2027 దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 54 మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో 44 మ్యాచ్‌లకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇస్తుంది. ఈ మ్యాచ్‌ల వేదికలను ప్రకటించారు.2027: 2027లో జరగనున్న ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ కోసం సన్నాహాలు మొదలయ్యాయి. ఈ టోర్నమెంట్‌ను దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా నిర్వహించనున్నాయి. మొత్తం 54 మ్యాచ్‌లు జరిగే ఈ మెగా ఈవెంట్ కోసం ఎంపిక చేసిన స్టేడియాలను క్రికెట్ దక్షిణాఫ్రికా (%జూూ%) ప్రకటించింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే సంయుక్తంగా ప్రపంచ కప్‌ను నిర్వహించడం ఇది రెండోసారి కాగా, నమీబియా ఈ పెద్ద టోర్నమెంట్‌ను మొదటిసారి నిర్వహిస్తుంది.ఈ ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా 44 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వగా, మిగిలిన 10 మ్యాచ్‌లు జింబాబ్వే, నమీబియాలో జరుగుతాయి. దక్షిణాఫ్రికాలో ఎనిమిది స్టేడియంలు ఎంపిక చేశాయి. వాటిలో జోహన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియం, కేప్ టౌన్‌లోని న్యూలాండ్స్ క్రికెట్ గ్రౌండ్, దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ క్రికెట్ గ్రౌండ్, ప్రిటోరియాలోని సెంచూరియన్ పార్క్, బ్లూమ్‌ఫోంటెయిన్‌లోని మాంగాంగ్ ఓవల్, గ్కెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్, తూర్పు లండన్‌లోని బఫెలో పార్క్, పార్ల్‌లోని బోలాండ్ పార్క్ ఉన్నాయి. ఈ మైదానాలన్నీ వాటి అద్భుతమైన సౌకర్యాలు, చారిత్రక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందాయి.దక్షిణాఫ్రికా మాజీ ఆర్థిక మంత్రి ట్రెవర్ మాన్యుయేల్ స్థానిక నిర్వాహక కమిటీకి అధిపతిగా ఉంటారు. దక్షిణాఫ్రికాలో మ్యాచ్‌లు జోహన్నెస్‌బర్గ్, ప్రిటోరియా, కేప్ టౌన్, దర్బన్, గ్కెబెర్హా, బ్లూమ్‌ఫోంటెయిన్, తూర్పు లండన్, పార్ల్‌లలో జరుగుతాయని %జూూ% ఒక ప్రకటనలో తెలిపింది. అదే సమయంలో, %జూూ% అధ్యక్షురాలు పెర్ల్ మాఫోషే మాట్లాడుతూ, 'వైవిధ్యభరితమైన, సమ్మిళితమైన, ఐక్యమైన దక్షిణాఫ్రికాను ప్రతిబింబించే ప్రపంచవ్యాప్త, స్ఫూర్తిదాయకమైన ఈవెంట్‌ను నిర్వహించడం 2027 ప్రపంచ కప్‌లో 14 జట్లు పాల్గొంటాయి. దాని ఫార్మాట్ 2003 ప్రపంచ కప్ లాగా ఉంటుంది. రెండు గ్రూపులుగా ఉంటుంది. ప్రతి గ్రూపులో ఏడు జట్లు ఉంటాయి. చివరిసారిగా 2003లో దక్షిణాఫ్రికా ఈ టోర్నమెంట్‌ను జింబాబ్వే, కెన్యాతో కలిసి నిర్వహించింది. అప్పుడు ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను గెలుచుకుంది

# ఉత్తమ ఇల్లాలు



**మణిభద్ర అగ్రహారంలో ఉండే దేవశర్మకు మతి చలించింది. 'అంతా విచిత్రమే' అని గొణుక్కుంటూ దేశాటన చేస్తుండేవాడు. అతనికి 'అంతా దైవాధీనం', 'ఎవరికెవరూ లేరు' అని గొణుక్కునే మరో ఇద్దరు పిచ్చివాళ్లు తోడయ్యారు. దైవాధీనానికి అనుకోకుండా రాకుమారి మాలతితో పెళ్లయింది. ఆ తరువాత అడవిలో ఒక మర్రిచెట్టు వద్దనుంచి మాలతిని రక్షించారు వాళ్లు ముగ్గురూ."నాన్నా! ఎందుకలా చేశారు? దైవ సపర్య చేయాలని చెప్పి.. నన్ను అర్ధరాత్రివేళ చీకట్లో తీసుకువెళ్లింది అందుకా?! ఆవేళ జరిగింది పూజ కాదా?! నా పెళ్లా?! ఇలాంటి పరువు తక్కువ పని ఎందుకు చేశారు?!" తీవ్రంగా ప్రశ్నించింది మాలతి.సమాధానం చెప్పలేక తల దించుకున్నాడు మందపాలుడు. కూతురు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తల్లి ఇలా చెప్పుకొచ్చింది.**

"నీ చిన్నతనంలో మన రాజ్యానికి విదేశాలనుంచి గొప్ప జ్యోతిషుడు వచ్చాడు. మీ నాన్నగారు నీ జాతకాన్ని ఆయనకు చూపించారు. ఆయన మనకు తెలియని భాషలో ఏదో రాసి ఇచ్చారు. అప్పుడు మీ నాన్నగారు ఆ భాష తెలిసిన ఒక పండితుణ్ని రప్పించి.. అందులో ఏముందో చదివించారు. అందులో నీ మొదటి భర్త పెళ్లినాడే మరణిస్తాడని, నీకు రెండోపెళ్లి తప్పదని రాసి ఉన్నది. నీకు వైధవ్యదోషం తప్పించేందుకే మీ నాన్నగారు ఆ పిచ్చివాడికిచ్చి నీకు మొదటి పెళ్లి జరిపించారు" అని చెప్పింది.ఇంతలోనే ఏమనిపించిందో ఏమో కానీ మహారాజు వైపు తిరిగి.."ఇప్పుడు జరిగింది చూస్తుంటే అంతా తారుమారుగా ఉంది. పోనీ మరోసారి ఆయనేం రాశారో చదివించకూడదా ప్రభూ!" అన్నది మహారాణి."నిజమే!" అంటూ మందపాలుడు అప్పటికప్పుడు ఆ భాష తెలిసిన మరో పండితుని కోసం కబురు చేశాడు.ఆ పండితుడు వచ్చి జాతక ఫలితాన్ని చదివాడు.

"ఇంతకుముందు చదివిన వారెవరో కానీ కొంచెం తికమక పడ్డట్లుగా ఉన్నారు మహారాజా! యువరాణిగారి భర్త చక్రవర్తి అవుతాడని ఇందులో రాసి ఉంది. రెండోసారి పెళ్లాడాలని ప్రయత్నించినవాడు వెనువెంటనే చస్తాడట" అన్నాడాయన."ఇది కూడా తప్పే! మొదటిసారి పెళ్లాడింది ఈ పిచ్చివాణ్ని. వీడు చక్రవర్తి అవుతాడా?!" విసుగ్గా అన్నాడు మందపాలుడు.

"చక్రవర్తి కాకపోయినా, వెర్రివాడయినా నా భర్తను నేను విడిచిపెట్టలేను. రెండోసారి మీరు జరిపింది నిజమైన పెళ్లి కాదు. నాన్నా! దయచేసి చెప్పండి.. ఈ ముగ్గురిలో నా భర్త ఎవరు?" దీనంగా అడిగింది మాలతి.మందపాలుడు అయోమయంగా ముఖం పెట్టాడు."అమ్మాయీ! ఆవేళ చీకటిలో నేను ముఖం సరిగా చూడలేదు. వాళ్లలో నిన్ను పెళ్లాడింది ఎవరో పోల్చుకోలేను. అయినా పిచ్చివాణ్ని వరించి నువ్వేం సుఖపడతావమ్మా?! హాయిగా మరో పెళ్లి చేసుకో. లేదంటే నువ్వు మాకు బరువు కాదు" అన్నాడు వేదనగా."వద్దు నాన్నగారూ! నేను నా భర్త ఎవరో తెలుసుకోవాలి. ఆయననే సేవించి నా జన్మ చరితార్థం చేసుకోవాలి".. దృఢంగా చెప్పింది మాలతి.ఆ తరువాత 'అంతా విచిత్రం, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అని ఎప్పుడూ పలికే ఆ పిచ్చివాళ్లు ముగ్గురినీ కోటలో ప్రవేశపెట్టారు. ఎందరో రాజవైద్యులు వారి పిచ్చి కుదర్చాలని ప్రయత్నిస్తున్నారు. రాకుమారిగా భోగాలు అనుభవించాల్సిన మాలతి, నారచీరలు ధరించి విరాగిణిలా మారి.. వాళ్లను సేవిస్తుండేది.కొంతకాలం బాగానే గడిచింది. ఒకరోజు తెల్లవారేసరికి ఆ ముగ్గురూ కోటలోనుంచి మాయమయ్యారు. విరాగిణిగా మారిన మాలతి కూడా ఎవరికీ తెలియకుండా వాళ్లను వెతుక్కుంటూ బయలుదేరింది.అనేక గ్రామాల్లో సంచరించి, ఎన్నో కష్టాలు భరించిన తరువాత.. ఆమె కృషి ఫలించింది. ఒక గ్రామంలో వాళ్లు ముగ్గురినీ ఆమె కనుక్కున్నది. మళ్లీ వాళ్లకు సేవలు చేయడంలో నిమగ్నమైంది. ఆ గ్రామంలోని ప్రజలే ఆ ముగ్గురికీ ఆహారం సమకూర్చి పెడుతుండేవారు.

అలా ఉండగా ఒకసారి ఆ గ్రామానికి.. దేశాటనలో ఉన్న భట్టి విక్రమార్కులు వచ్చారు. ఆ పిచ్చివాళ్లను, మాలతిని చూసి.. అసలు సంగతేమిటో తెలుసుకోవడానికి వాకబు చేయసాగారు.

"అమ్మాయీ! నిన్ను చూస్తుంటే గొప్పింటి బిడ్డలా ఉన్నావు. నీకింత కష్టం ఎందుకు వచ్చింది?! వీరు విక్రమార్క మహారాజులవారు వీరితో చెప్పుకో అమ్మా!" అన్నాడు భట్టి.

విక్రమార్కునికి మరోసారి నమస్కారం చేసి..

"మహాప్రభూ! నేను నా కష్టాన్ని ఎవరితోనూ చెప్పాలని అనుకోలేదు. కానీ, మీరు నా తండ్రిలాంటి వారు. మీతో చెప్పకుండా ఉండటం మంచిది కాదు కనుక, చెబుతున్నాను" అంటూ మాలతి తన కథనంతా వివరంగా చెప్పింది. పూర్తయిన తరువాత..

"ప్రభూ! వీళ్లు ముగ్గురిలో నా భర్త ఎవరో మీరే నిరూపించి చెప్పాలి" అని కోరింది.

"అమ్మాయీ! నీ కష్టాన్ని తొలగించకుండా మేం ఉజ్జయినికి తిరిగి పోయేది లేదు" అని విక్రమార్కుడు అభయమిచ్చాడు.

### ఆ ముగ్గురినీ తేరిపార చూసి..

"ప్రభూ! వీళ్లను చూస్తే కులీనుల్లా ఉన్నారు. సామాన్యులు మాత్రం కాదు. ముఖ్యంగా దైవాధీనాన్ని ఎక్కడో చూసినట్లుంది. కానీ, ఎందుకు వీళ్లిలా పిచ్చివాళ్లుగా మారారో తెలుసుకుంటే తప్ప ఈ చిక్కుముడి విడిపోదు" అన్నాడు భట్టి."పోనీ ఒక్కసారి వాళ్లనే పలకరించి చూడకూడదా?!" అన్నాడు చిరునవ్వు చిందిస్తూ విక్రమార్కుడు.

భట్టి వాళ్లతో మాట్లాడాలని ప్రయత్నించాడు. కానీ, వాళ్లు ముగ్గురూ అదే పాత పాట పాడారు. 'అంతా విచిత్రమే, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అన్న మూడు మాటలూ తప్ప మరో మాట లేదు.

"ఈ మాటలకు ఏదో అర్థం ఉండకపోదు. పిచ్చి పట్టేంతగా వీళ్ల మనసులు చెదిరిపోయిన తరువాతే ఈ మాటలు పుట్టి ఉంటాయి. అవేమిటో కనుక్కోవాలి" అన్నాడు భట్టి.

విక్రమార్కుడు తల ఊపాడు. అప్పటినుంచి ఆ ముగ్గురూ ఎక్కడికి వెళ్తే అక్కడికి మాలతితో పాటుగా భట్టి విక్రమార్కులు కూడా అనుసరిస్తూ వెళ్లసాగారు. కొంతకాలానికి వారంతా జయంతమనే పట్టణానికి చేరుకున్నారు.

అక్కడికి చేరిన రెండోరోజునే రాజవీధిలో పెద్ద కోలాహలం బయల్దేరింది. పట్టణాన్నేలే బలవర్ధన రాజుకు సంతానం లేదు. అందువల్ల ఆయన తన వారసుణ్ని ఎంపిక చేయడానికి గానూ.. పట్టపుటేనుగుకు బంగారు కలశాన్ని, పూలదండను ఇచ్చి పంపాడు. ఆ ఏనుగు కలశంలోని నీటిని ఎవరిపై అభిషేకించి, పూలదండ వేస్తుందో.. వాళ్లే ఆ రాజ్యానికి తదుపరి రాజు అవుతాడు.

ఏనుగు ఎన్నిక చేయబోతున్నదనే సరికి పట్టణంలో ఉండే కొందరు పౌరులకు ఆశ పుట్టింది. ఆ ఏనుగును మాయచేసి దండ వేయించుకోవాలని ప్రయత్నించ సాగారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఏనుగు వారినెవరినీ ఎన్నిక చేయలేదు.

సరాసరి దైవాధీనం వద్దకు పోయింది. అతడి శిరస్సుపై కలశ జలాన్ని పోసి, మెడలో మాల వేసింది. రాజభటులు వచ్చి, అంబారీ ఎక్కమని ప్రార్థించారు. కానీ, అతడు వాళ్ల మాటలేమీ పట్టించుకోలేదు. ఎప్పటిలాగానే 'అంతా దైవాధీనం' అంటూ కూర్చున్నాడు.

సంగతి తెలిసి, బలవర్ధనుడు హతాశుడయ్యాడు.

"మరోసారి ఏనుగును సిద్ధం చేయండి. మరొకరిని ఎంపిక చేస్తుందేమో చూద్దాం" అని ఆజ్ఞాపించాడు.

కానీ, భటులు తెచ్చిన వర్తమానాన్ని విన్న తరువాత అప్పటివరకు కొలువులోనే ఉన్న విజయవర్ధనుడు అనే వ్యక్తి పైకి లేచాడు.

"ఆయన ఎక్కడున్నాడో నాకు చూపించండి" అంటూ దారి తీశాడు.

దూరం నుంచే చేతులు జోడించి.. "భూపాలదేవ చక్రవర్తీ జయము జయము!" అని దైవాధీనాన్ని పిలిచాడు.

అతనిలో మాత్రం ఏ కదలికా లేదు.

అప్పుడు విజయవర్ధనుడు ఒక పద్యం చదివాడు. ఆ పద్యానికి అర్థం ఏమిటంటే..

"ఓ భూపాలదేవ చక్రవర్తీ! ఆడవారిలో చెడ్డగుణాలను ఏకరవు పెట్టడం గొప్పతనం అనిపించుకోదు. ఉత్తములైన స్త్రీలవల్లే ఈ లోకంలో ధర్మం పాలించబడుతున్నది. ఇక్కడ బంధాలు %--% బాంధవ్యాలు అన్నీ దైవాధీనమే! కానీ, నిజానికి ఎవరికి ఎవరూ లేరు. సముద్రంలో కెరటాల్లా సంసారంలో కూడా కష్టసుఖాలు కలుగుతుంటాయి. వీటన్నిటినీ చూస్తూ కర్మగతిని అనుసరించి పోవడమే తప్ప.. ఒక్క నిట్టూర్పు విడిచి వైరాగ్యాన్ని తెచ్చుకునేందుకు కూడా మానవునికి స్వాతంత్ర్యం లేదు. ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రజలను చక్కగా పాలించి, కీర్తి గడించు"

.. ఈ పద్యం విజయవర్ధనుని నోటివెంట వస్తూనే దైవాధీనానికి పిచ్చి కుదిరిపోయింది. వెంటనే తన మంత్రిని చేరుకుని..

"విజయవర్ధనా! కుశలమా?" అని అడిగాడు.

దైవాధీనంతోపాటు దేవశర్మ, 'ఎవరికెవరూ లేరు' కూడా ఒకేసారి మామూలు వాళ్లయ్యారు.

జరుగుతున్నదంతా చూస్తూ మాలతి, భట్టి విక్రమార్కులు ఆశ్చర్యపోయారు. దూరాన నిల్చుని చూస్తున్న పౌరులకు కూడా ఏ విషయమూ సరిగా అర్థం కాలేదు.

### అప్పుడు విక్రమార్కుడు..

"భూపాలదేవా! మీ విజయవర్ధనుల వారు చదివిన పద్యంలో 'ఉత్తములైన స్త్రీలవల్లనే లోకంలో ధర్మం రక్షించబడుతున్నది' అని చెప్పారు. ఆ ఉత్తమ స్త్రీ ఇదిగో.. ఈమె పేరు మాలతి. మీ ఇల్లాలు" అన్నాడు.

మాలతి తన భర్తకు నమస్కారం చేసింది. భూపాల దేవుడు ఆమెను స్వీకరించాడు. ఆ తరువాత తాను పిచ్చివాడిగా ఎలా మారాడో స్వయంగా వివరించాడు.

"నేను రాజ్యానికి వచ్చిన చాలాకాలం తరువాత కూడా వివాహం చేసుకోలేదు. పిల్లల కోసమైనా పెళ్లి చేసుకోమని మా విజయవర్ధనుడు ఎప్పుడూ హెచ్చరించేవాడు. కానీ, నేనతని మాటలు లెక్క చేయలేదు. పైగా ఆడవాళ్లు దుష్టులనీ, వాళ్ల మనసులు ఎప్పుడెలా మారిపోతాయో చెప్పలేమని, వాళ్ల సాంగత్యంలో మగవాడు పూర్తిగా చెడిపోతాడని వాదించేవాణ్ని. నన్ను ఒప్పించడానికి విజయవర్ధనుడు ఎన్నెన్నో ప్రయత్నాలు చేసేవాడు.

ఒకరోజున గొప్ప సిద్ధపురుషుణ్ని తీసుకువచ్చాడు. ఆయనతో కూడా చాలాసేపు వాదించాను. చివరికాయన..

'దైవాధీనమై నడిచే జగత్తులో పురుషప్రయత్నం నామమాత్రమే' అన్నాడు. ఇందాకా విజయవర్ధనుడు చదివిన పద్యాన్ని చదివి వెళ్లిపోయాడు. నేనాయన వట్టి వెర్రివాడని అనుకున్నాను.ఆ రాత్రి నేను నిద్రిస్తుండగా ఏదో ఒక మహాశక్తి నా చేయి పట్టుకుని లేపింది. నన్ను చాలాదూరం నడిపించింది. ఎంతసేపు నడిచానో నాకే తెలియదు. తెల్లవారి చూసేసరికి మానవ మాత్రులెవరూ ఒక్కరాత్రిలో నడవలేనంత దూరం వచ్చేశానని అర్థమైంది. దైవమంటూ ఒకటి ఉంటే ఆ వేళ నన్ను చేయిపట్టుకుని నడిపించిందే అయి ఉంటుందని అనిపించింది. అప్పటినుంచి అంతా దైవాధీనం అన్నమాటనే తలుచుకుంటూ ఉండిపోయాను" అని చెప్పాడు.

"మీరు మాయమైన తరువాత, ఆ సిద్ధపురుషుడే నాకు ఆ పద్యాన్ని చదివితే మీరు బాగవుతారని చెప్పాడు మహారాజా! దానివల్లనే మిమ్మల్ని, మన రాజ్యాన్ని కాపాడుకోగలిగాను" అన్నాడు విజయవర్ధనుడు.

ఆ తర్వాత దేవశర్మ తాను 'అంతా విచిత్రమే' అంటూ ఉండిపోవడానికి మూలమైన కథను వినిపించాడు. ఆ తరువాత వంతు.. 'ఎవరికెవరూ లేరు' అని పలికే వ్యక్తిది. ఆయన అసలుపేరు నవకుబేరుడు. గొప్ప వర్తకుడు. బహుకుటుంబీకుడు.

వార్ధక్యదశ సమీపిస్తున్నా కుటుంబం కోసమే డబ్బు కూడబెట్టేవాడు. బీదసాదలకు దానధర్మాలు చేసేవాడు కాదు. డబ్బు ఖర్చయిపోతుందని పుణ్యకార్యాలకు దూరంగా ఉండేవాడు. కాశీ రామేశ్వరాలు చూసిన పాపాన పోలేదు.

"భూపాలదేవునిలాగే నాకు కూడా ఒక సిద్ధపురుషుని వల్ల జ్ఞానోదయమైంది. ఏ కుటుంబం కోసమైతే నేను పిసినారిగా బతుకుతున్నానో.. ఆ కుటుంబంలో ఏ ఒక్కరికీ తమ ప్రాణాలకంటే నేను ఎక్కువ కాదని అర్థమయ్యేలా ఆయన చేశాడు. దాంతో అప్పటినుంచి 'ఎవరికెవరూ లేరు' అన్నమాటలనే తారకమంత్రంగా భావిస్తూ బతుకుతున్నాను" అని నవకుబేరుడు తన కథ వినిపించాడు.

మాలతి జాతకం నిజమైంది. చక్రవర్తి అయిన భూపాలదేవుడే ఆమెకు భర్తగా లభించాడు. అదనంగా లభించిన జయంతరాజ్యాన్ని భూపాలదేవుడు తన మిత్రులిద్దరికీ బహుమానంగా సమర్పించాడు. ఉత్తమురాలైన మరో స్త్రీని పెళ్లాడి దేవశర్మ రాజయ్యాడు. నవకుబేరుడు అతనికి మంత్రిగా స్థిరపడ్డాడు. ఉత్తములైన స్త్రీలవల్లనే ఈ లోకంలో ధర్మం ఇంకా నిలబడుతున్నదని సందేశమిచ్చి.. భట్టి విక్రమార్కులు ఉజ్జయినికి ప్రయాణమయ్యారు.

# చిన్న సైకిల్



చింటూ చిన్న సైకిల్ కావాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ వాళ్ల నాన్న చిన్న సైకిల్ కొనివ్వకపోగా చివాట్లు పెట్టేవారు.'చిన్నోడు అడుగుతున్నాడు. సైకిల్ కొనివ్వచ్చు కదా!' అని చింటూ వాళ్ళ అమ్మ అంటే.. 'వాడు ఇంకా చిన్నవాడే కదా! వాడికప్పుడే సైకిల్ ఎందుకూ..? నువ్వు వాడికి వంత పాడతావు' అని కసురుకునేవారు.'చిన్నప్పుడే కదండీ, చిన్న సైకిల్ తొక్కేది! పెద్దయితే పెద్ద సైకిలో, పెద్ద మోటార్ సైకిల్నో నడుపుతాడు' అని చింటూ వాళ్ళ అమ్మ అనేది.'ఆహా! నడుపుతాడు పెద్ద సైకిల్, పెద్ద మోటార్ సైకిల్' అని వెటకారంగా అనేవాడు చింటూ వాళ్ళ నాన్న.

ఆదివారం నాడు చింటూ ఇంట్లో ఉన్న పెద్ద సైకిల్ తీసుకుని, ఊరి పొలిమేరవైపు తోసుకొని వెళ్ళసాగాడు. అంతలోనే తోటి స్నేహితులు చిన్న సైకిల్ మీద 'రరు రరు' మంటూ దూసుకుని, చింటూని దాటుకొని, వెళ్ల సాగారు.చింటూ చిన్నబోయి పెడల్ మీద కాలు వేశాడు. అంతే సైకిల్ చైన్ ఊడిపోయింది! చింటూ ఎంత ప్రయత్నించినప్పటికీ, చైను పెట్టడం కుదరడం లేదు చింటూ చేతులకంతా నల్లగా ఆయిల్ మరకలు అంటుకున్నాయి.

ఇంతలో విజరు అనే కుర్రాడు వచ్చాడు చింటూని ఏమైందని అడిగి, సైకిల్ స్టాండ్ వేసి చిన్న కట్టెపుల్ల సహాయంతో చిటికెలో చైన్ పెట్టేశాడు. అప్పుడు చింటూకి వాళ్ళ నాన్న కారు డ్రైవర్ కావడం కారుకు స్వయంగా తనే టైర్లు మార్చుకోవడం, కారును రిపేరు చేసుకోవడం కళ్ళ ముందు కదలాడింది. నెమ్మదిగా పెద్ద సైకిల్ తోసుకొని, ఇంటికి వచ్చి, జాగ్రత్తగా సైకిల్ స్టాండ్ వేసి, శుభ్రంగా తుడవ సాగాడు.'చూశారా! చింటూ పెద్ద సైకిల్ ఎంత పందులాగా ఉంచుకుంటున్నాడో' అంది చింటూ వాళ్ళ అమ్మ. 'అవునవును' అని చిరునవ్వు నవ్వాడు చింటూ వాళ్ళనాన్న.'నాన్న గేర్ కేస్ అంటే ఏంటి?' అని ఆరాగా అడిగాడు చింటూ. వెంటనే వాళ్లనాన్న సైకిల్ దగ్గరకొచ్చి, గేర్ కేసును చూపించారు. 'మరి మడ్గర్ అంటే?' అని మళ్ళీ అడిగాడు చింటూ. తండ్రి చూపించారు. అలాగే సైకిల్లో అన్ని భాగాలను, వస్తువులను చింటూ వాళ్ళ నాన్నను అడిగి మరీ తెలుసుకున్నాడు. వాళ్ళ నాన్న కూడా విసుక్కోకుండా వివరంగా చెప్పారు.ఆ రోజు సంక్రాంతి పండుగ. పొద్దునే చింటూని వాళ్ళ నాన్న పిలిచి 'ఇదిగో' అంటూ కీ చైన్ ఇచ్చారు.

'దేనిది నాన్న!' అంటూ ఆశ్చర్యంగా అడిగాడు చింటూ. 'నీ చిన్న సైకిల్ది.' అన్నారు వాళ్ళ నాన్న.

'నిజమా!' అని చింటూ ఎగిరి గంతేశాడు. 'నిజమే చింటూ నీకు ఇప్పుడు సైకిల్ తొక్కడమే కాదు, సైకిల్ను శుభ్రంగా ఉంచుకోవడం, జాగ్రత్తగా వాడుకోవడం కూడా వచ్చింది. మనిషికి ఏదైనా గాయమైతే డాక్టర్ దగ్గరికి వెళ్లే లోపలే ప్రథమ చికిత్సగా గాయాన్ని కడిగి, పసుపు రాయడం, గాయం తీవ్రతను బట్టి కట్టు కట్టడం చేయాలి. అలాగే సైకిల్కు ఎప్పుడైనా, ఏదైనా పోయినా మనం బాగు చేసుకునేలా ఉండాలి. ఆ నేర్పు నీకిప్పుడు వచ్చింది. అందుకే ఇప్పుడు నీకు చిన్న సైకిల్ కొనిచ్చాను' అని అసలు విషయం చెప్పారు చింటూ వాళ్ళ నాన్న.

# ఉత్తమ పొదుపు

**రామాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో రాము ఐదో తరగతి చదువుతున్నాడు. ఆ రోజు ప్రధానోపాధ్యాయులు ప్రార్థనా సమావేశంలో "చూడండి పిల్లలూ! మన దేశ రక్షణ కోసం కాశ్మీర్ సరిహద్దుల్లో, చలిని లెక్క చేయక, సుఖాన్నీ వదిలేసి, అయిన వాళ్లందరికీ దూరంగా ఉంటూ మన దేశాన్ని కాపలా కాస్తున్న మన సైనికులను ముష్కరులు నిర్దాక్షిణ్యంగా, నిష్కారణంగా హతమార్చారు. వారి ఆత్మ శాంతి కోసం మనం ఒక్క నిముషం మౌనం పాటిద్దాం." అని మౌన ప్రార్థన అందరి చేతా చేయించారు.**



"పిల్లలూ! మీరు ఒక పది రోజుల పాటు మీ సొంత ఖర్చులు మానుకుని పొదుపు చేసి ఎంత మొత్తాన్నైతే దాచగలరో దాన్ని మన కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు సహాయార్థం పంపుదాం. ఈ రోజు నుంచీ మీరంతా పొదుపు పాటించి ఆ సొమ్ము ఎంతైనా సరే పది రోజులయ్యాక నాకు అందజేస్తే వారి పేర్లు రాసుకుని మీరిచ్చిన సొమ్మును నేను వారి సహాయ నిధికి పంపుతాను. మీకు పొదుపు గూర్చి, మన కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలకు సాయం చేయడం అనే సూత్రాన్ని నేర్పించాలనే ఇలా చేయిస్తున్నాను. అంతే కానీ మనం ఇచ్చే పాతికో పరకో వారికి పెద్దగా ఏమీ ఉపయోగ పడదు. అయినా మన వంతు సాయం అందించడం మన ధర్మం." అని చెప్పారు.

రాము ఒక పేద కుటుంబానికి చెందిన వాడు. వాని అమ్మానాన్న గార్లు కూలి చేసి బతుకుతూ రామూను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. రాము ఆలోచించసాగాడు. 'ఎలా పొదుపు చేయాలి? ఏ ఖర్చు మానుకోవాలి' అని తీవ్రంగా ఆలోచించాక మనస్సులో రామూకు ఒక ఆలోచన తళుక్కున మెరిసింది.

ఆ రోజు అమ్మ పాఠశాలకు వచ్చే ముందు తనకు రోజులాగే ఇచ్చిన రెండు రూపాయలు నిక్కరు జేబులో తగిలాయి. రామూ ఉదయం, మధ్యాహ్నం చెరో పూటా ఇంటర్ బెల్లో ఆ రూపాయితో ఏదైనా కొనుక్కు తింటాడు. రామూ ఆ రోజు చిరుతిండి ఏమీ కొనుక్కోక ఆ సొమ్మును పుస్తకాల సంచీకి అమ్మ కుట్టిన రహస్య జేబులో దాచాడు. అంతా ఇంటర్బెల్లో ఏవేవో కొనుక్కు తింటున్నా రాము మాత్రం అటుకేసి వెళ్లలేదు. అంతా రామూకేసి చూస్తూ నవ్వుకున్నారు. "తిండికే లేని వాడు మిఠాయిలేం తింటాడురా పాపం" అని హేళన కూడా చేశారు.

అలా పది రోజులూ అయ్యాయి. ప్రధానోపాధ్యాయులు ప్రార్థన అయ్యాక ఒక కాయితం మీద పేర్లు రాసుకుంటూ పిల్లలు ఇచ్చిన సొమ్ము రాసుకోసాగారు.

అంతా వంద, వందా యాభై, అలా ఇచ్చి పేర్లు రాయించుకుంటున్నారు. చివరగా రామూ వచ్చాడు. తన దోసిటిలోని ఒక రూపాయి బిళ్లలు 20 ప్రధానోపాధ్యాయుని బల్లపై పోశాడు. ఆయన రామూ వేపు చూసి వాటిని లెక్కించి "రామూ! ఇరవై రూపాయలు. ఔనా! అంతేనా?" అని అడిగారు.

"ఔను మాస్టారూ!" అన్నాడు రామూ. తరగతిలో అంతా ఫక్కున నవ్వారు.

ప్రధానోపాధ్యాయులు "హుష్" అని వారిని హెచ్చరించి, "రామూ ఈ 20 రూపాయలనెలా దాచావు?" అని అడిగారు.

"మాస్టారూ! మా అమ్మ రోజూ నాకు రెండు రూపాయలు ఔట్బెల్లో పిప్పరమెంట్లు కొనుక్కోడానికి ఇస్తుంది. ఈ పది రోజులూ నేను ఏమీ కొనకుండా దాచిన 20 రూపాయలు ఇవి." అని చేతులు కట్టుకుని చెప్పాడు.

ప్రధానోపాధ్యాయులు "పిల్లలూ! మీరంతా ఎలా ఇంతింత సొమ్ము నాకు ఇచ్చారు?" అని అడిగారు.

దానికి పిల్లలూ చాలా గర్వంగా "మా నాన్నగారిని అడిగాము, అమ్మను అడిగాము, మా తాత ఇచ్చారు. అవ్వ ఇచ్చింది" అంటూ చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు "బాగుంది. ఐతే రామూ స్వయంగా తాను తినే పిప్పరమెంట్లు కొనుక్కోడం ఆపేసి పొదుపు చేసి, ఎవ్వరినీ అడక్కుండా దాచిన 20 రూపాయలు నిజమైన దానం సొమ్ము. మీరంతా ఇచ్చినది ఎక్కువ సొమ్మైనా అది అరువులా అడిగి తెచ్చినదే కానీ మీరు పొదుపు చేసినది కాదు. రామూ ఇచ్చినదే నిజమైన దానం. అదే ఉత్తమ లక్షణం. 'గంగిగోవుపాలు గరిటెడైనను చాలు' అన్నట్లు స్వయంగా పొదుపు చేసి ఇవ్వడంలోని ఆనందం ఇతరులను అడిగి ఇవ్వడంలో లేదని తెలుసుకోండి." అంటూ రామూ భుజం తట్టి అభినందించి చప్పట్లు చరిచారు. అంతా తలలు వంచుకున్నారు.